# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి: 14
సంచిక: 12
డిసెంబరు 2025
వెల: రూ. 5/-



ఫెడరేషన్ వ్యవస్థాపకులు
లక్ష్మణరావు కన్నుమూత



జర్నలిస్టులపై దాడుల నివారణకు ప్రభుత్వం హైపవర్ కమిటీని నియమించాలని కోరుతూ హోంమంత్రి వంగలపూడి అనితను కలిసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం



విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో డిసెంబరు 10న జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశ దృశ్యం







విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో డిసెంబరు 10న జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశానికి హాజరైన రాష్ట్ర
ఆఫీస్‌బేరర్లు, కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాలకు చెందిన ప్రతినిధులు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

సంపుటి: 14 డిసెంబరు 2025 సంచిక: 12


లోపలి పేజీల్లో...


హైపవర్ కమిటీని వీలయినంత త్వరలో నియమిస్తాం ........ 4
జర్నలిస్టుల చలో విజయవాడ ........... 5
మీడియాకు ప్రాణాంతక సంవత్సరం 2025 .............. 6
ఆ జర్నలిస్టులను విడుదల చేయండి ..................... 7
డిజిటల్ చట్టంలోని లోపాలకు బాధ్యులెవరు? ........... 8
ఒంగోలు నుంచి యుఎన్‌కు ఎదిగిన తొలి తెలుగు జర్నలిస్టు .............. 11
ఫేక్ న్యూస్ ప్రజాస్వామ్యానికి ముప్పు ..................... 12
అక్రిడిటేషన్ గుర్తింపు కార్డు మాత్రమే ................ 13
ఎన్నికలవేళ బంగ్లాదేశ్ జర్నలిస్టుల్లో భయాందోళన --------- 15
న్యూస్ ఛానళ్ల ఇష్టారాజ్యం ............... 16
16యేళ్ల వారికి సోషల్ మీడియా నిషేధం ...... 18
రాష్ట్రంలో మరింత మందికి ఈఎస్ఐ రక్షణ ...... 19



సంపాదకులు

ఎ.అమరయ్య

వర్కింగ్ ఎడిటర్స్

ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్

సంపాదకవర్గం

జి.ఆంజనేయులు ఎన్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్ ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు వి.గోపి
వి.రామారావు ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి వి.భక్తవత్సలం
ఒ.శాంతి ఎన్.మురళీశంకర్
కె.ఎన్.శంకరరావు జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:



PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads,
Musheerabad, Hyderabad-500 020, A.P.

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.



EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9347921291



RNI No. APMUL/2009/37690


## చలో విజయవాడ విజయవంతం చేయండి

జర్నలిస్టుగా పనిచేసేవారికి ప్రభుత్వం అక్రిడిటేషన్ సదుపాయం కల్పించింది. ఇది దశాబ్దాలుగా కొనసాగుతున్నది. సాధారణంగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి సమాచార సేకరణకు ఇబ్బంది కలగకుండా చూసేందుకు ఈ ఏర్పాటు చేసింది. కాలక్రమంలో నెట్‌వర్క్ విస్తరించడం, ప్రచురణ కేంద్రాలు పెరగడంతో అక్రిడిటేషన్లు పొందేవారి సంఖ్య పెరిగింది. డెస్క్‌లో పనిచేసే జర్నలిస్టులకూ అక్రిడిటేషన్ సదుపాయం విస్తరించారు. ప్రతి రెండేళ్ల కొకసారి ఇచ్చే అక్రిడిటేషన్లు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈసారి రెండేళ్లుగా పాతకార్డులనే కొనసాగిస్తున్నారు. కొత్త కార్డులు ఇవ్వడం లేదు. సమాచార సేకరణకు గుర్తింపుగా ఉపయోగపడే కార్డును బస్సు పాసు పొందేందుకు, ఆరోగ్యబీమా సదుపాయం పొందేందుకు అర్హతగా నిర్ణయించారు. దానికితోడు ఈ కార్డు ఉన్నవారికే రేపు ఇంటిస్థలం కేటాయిస్తారనే ప్రచారం ముమ్మరంగా సాగించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలాకాలంగా ఇంటిస్థలం కోసం జర్నలిస్టులు కోరుకుంటున్నప్పటికీ కేటాయించడం లేదు. హైదరాబాద్‌లోని సొసైటీకి కేటాయించిన స్థలం కోర్టు ఆదేశాల కారణంగా ఇప్పటికీ సొసైటీకి స్వాధీనం కాలేదు. ఒకపక్క ప్రభుత్వాలు ఈఎస్ఐ సదుపాయం పనిచేసే ప్రతివారికీ కల్పిస్తామని ప్రచారం చేస్తున్నాయి. అందరికీ ఆరోగ్యబీమా ప్రభుత్వలక్ష్యమంటున్నాయి. మీడియాలో పనిచేసే జర్నలిస్టులకు ఎంతమందికి ఈఎస్ఐ సదుపాయం ఉందో చెప్పగలిగే పరిస్థితి ప్రభుత్వాలకు ఉందా? వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వాలు సుదీర్ఘకాలం జర్నలిస్టు వృత్తిలో కొనసాగిన వృద్ధ పాత్రికేయులకు పెన్షన్ ఇచ్చేందుకు మాత్రం తటపటాయిస్తున్నాయి. జర్నలిస్టులకు ప్రభుత్వం కల్పించిన ఆరోగ్యబీమా సదుపాయం గతంలో పెద్దసంఖ్యలో వినియోగించుకున్న జర్నలిస్టుల సంఖ్య చాలావరకు తగ్గింది. ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్యబీమా వినియోగంపై సమీక్ష ఉండేది. ఇప్పుడది లేదు. సమగ్రబీమా పేరిట ప్రమాదబీమా సదుపాయం జర్నలిస్టులకు కల్పించిన ప్రభుత్వం ఆ విషయాన్ని పక్కన పెట్టేసింది. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలుచేసే విషయంలో మౌనముద్ర వహిస్తున్నాయి. పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నడుం బిగించింది. ఉద్యమబాట తప్ప మరోమార్గం లేదని భావిస్తోంది. ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వాన్ని కదిలించేందుకు త్వరలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించాలని తలపెట్టింది. ధ్వంసమైపోతున్న జర్నలిస్టు వృత్తిని కాపాడుకునేందుకు, ఆ వృత్తిని కొనసాగించే జర్నలిస్టును రక్షించుకునేందుకు సాగించే ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని జర్నలిస్టులందరూ కలిసి రావాలని చలో విజయవాడ కార్యక్రమాన్ని ఫలప్రదం చేయాలని కోరుతున్నాం.

# మీడియాకు ప్రాణాంతక సంవత్సరం 2025

**- 67 మంది జర్నలిస్టులు మృతి**
**- ప్రమాదకర దేశాలలో మెక్సికోకు రెండో స్థానం**
**- 53 మంది నిర్బంధం**
**- 135 మంది అదృశ్యం**
**- ఉక్రెయిన్, హెూండూరాస్‌లలో ఇద్దరూ విదేశీ జర్నలిస్టులు మృతి**

ప్రపంచవ్యాప్తంగా 2025వ సంవత్సరంలో డిసెంబరు ఒకటో తేదీ నాటికి 67 మంది జర్నలిస్టులు మరణించారు. అనేకమంది జర్నలిస్టులు అదృశ్యం కాగా 53 మంది జర్నలిస్టులు ప్రపంచవ్యాప్తంగా జైల్లో ఉన్నారు. ప్రస్తుతం 37 దేశాల్లో 135 మంది జర్నలిస్టులు జాడ తెలియకుండా పోయారు. 26 మంది జర్నలిస్టులు ఉగ్రవాద ముఠాల వద్ద బందీలుగా ఉన్నారు. హైతీ ఉగ్రవాదుల వద్ద ఏడుగురు బందీలుగా ఉండగా, యెమెన్‌లో మిగిలిన వారు బందీలుగా ఉన్నారు. ఒక్క పశ్చిమాసియా, లాటిన్ అమెరికాలోని 72శాతం జర్నలిస్టులు అదృశ్యమయ్యారు. ప్రపంచవ్యాప్తంగా 10 దేశాలు జర్నలిస్టులకు ఈనాటికీ కారాగార వాసాలుగా మిగిలిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా గణాంకాలు చూసినప్పుడు సిరియాలో అత్యధిక సంఖ్యలో జర్నలిస్టులు జాడ తెలియకుండా పోయారు. ముఖ్యంగా సురక్షతంగా భావిస్తున్న వారి మాతృదేశాల్లోనే జర్నలిస్టులకు ఎక్కువ అపాయాలు జరుగుతున్నాయి. వార్తల కవరేజీకి బాధ్యతల నిర్వహణలో ఇద్దరు జర్నలిస్టులు మాత్రమే ఈ ఏడాది విదేశాలలో మరణించారు. డ్రోన్ దాడిలో ఫ్రెంచ్ ఫోటో జర్నలిస్ట్ ఆంటోనీ లల్లికన్ మరణించగా, సాల్వడార్ దేశానికి చెందిన జర్నలిస్టు సేవియర్ హెర్కులన్ హాండూరన్‌లో మరణించారు. మిగిలిన జర్నలిస్టుల్లో అందరూ స్వదేశాలలోనే హత్యలకు గురయ్యారు. జర్నలిస్టులు ఈ ఏడాది ప్రమాదాల బారినపడి మరణించలేదు. హత్యలకు గురయ్యారు. వృత్తిపరంగా హత్యలకు గురయ్యారు. వారిని వెంటాడి వేటాడి చంపారు. ఆసియాలో 43.54శాతం, యూరప్, సెంట్రల్ ఆసియాలలో 23.84శాతం అమెరికాలో, 20.48 శాతం జర్నలిస్టులు నిర్బంధంలో ఉన్నారు.

రిపోర్టర్స్ విఠౌట్ బోర్డర్స్ సంస్థ ప్రాంతాలవారీగా ఈ గణాంకాలను సమకూర్చింది. పూర్వపు సోవియట్ రిపబ్లిక్‌లో జర్నలిస్టులు నియంత పోకడలకు బలవుతున్నారు. జార్జియా, అజర్‌బైజాన్, బైలారస్‌లలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదు. బెదిరింపులు వారికి నిత్యకృత్యం. అజర్‌బైజాన్‌లో ప్రస్తుతం 35 మంది జర్నలిస్టులు జైల్లో మగ్గుతున్నారు. ఇజ్రాయిల్‌లో 20 మంది పాలస్తీనా జర్నలిస్టులు, గాజా వెస్ట్‌బ్యాంకులలో 16 మంది జర్నలిస్టులు జైళ్లలో మగ్గిపోతున్నారు. మాలిలో రేడియో కోటన్ డే అన్సాం గో జర్నలిస్టు, డైరెక్టర్ సాలెగ్ అగ్ జిద్దో, ప్రజంటర్ ముస్తఫా కోనే ఇద్దరూ 2023 నవంబర్ నుండి గుర్తుతెలియని సాయిధ ముఠాల వద్ద బందీలుగా ఉన్నారు. ప్రపంచ దేశాల్లో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాల వల్ల అవినీతి మానవ వ్యతిరేక దాడులు, హింస, ద్వేషం ఏటేటా పెరుగుతున్న తరుణంలో జర్నలిస్టులు కేవలం మరణించడం లేదు వారు హత్యలకు గురవుతున్నారు. జర్నలిస్టుల హత్యా ఘటనలు ఏటేటా పెరుగుతున్నాయి. ఈ ఏడాది పశ్చిమాసియా అగ్రస్థానంలో ఉంది. అత్యధికంగా జర్నలిస్టులు ఈ ప్రాంతంలో జరిగిన ఘర్షణలో మరణించారు. గాజా ప్రాంతం అగ్రస్థానంలో ఉండగా మెక్సికో రెండో స్థానంలో ఉంది. వీటిల్లో ప్రభుత్వాలు స్వయంగా చేసిన హత్యలు ఉన్నాయి. వ్యవస్థాగతమైన నేరాలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నందువల్ల జర్నలిస్టుల హత్యలు కూడా పెరుగుతున్నాయి. 2025లో ఇప్పటివరకు మరణించిన జర్నలిస్టులలో 57 మంది యుద్ధం లేదా క్రిమినల్ నెట్‌వర్క్ కారణంగా మరణించారు.

సాధారణ పోలీసులు, పారామెలటరీ దళాలు సహా హంతక ముఠాలు కూడా ఈ హత్యలకు కారకులవుతున్నారు. గడచిన 12 నెలల్లో ఇజ్రాయిల్ సాయుధ బలగాల చర్యల కారణంగా 43శాతం జర్నలిస్టులు హత్యలకు గురయ్యారు. చైనా, రష్యా, ఉక్రెయిన్, మయన్మార్ దేశాలు జర్నలిస్టులకు అతిపెద్ద బందిఖానాలుగా మారాయి. చైనాలో 121 మంది జర్నలిస్టులు జైళ్లల్లో బందీలుగా ఉండగా రష్యాలో 48 మంది, ఉక్రెయిన్‌లో 26 మంది, మయన్మార్‌లో 47 మంది జర్నలిస్టులు బెలారస్‌లో 33 మంది, వియత్నాంలో 28 మంది, అజార్‌బైజాన్‌లో 25 మంది, ఇరాన్‌లో 21 మంది, ఇజ్రాయిల్‌లో 20 మంది, ఈజిప్టులో 20 మంది, సౌదీ అరేబియాలో 19 మంది జర్నలిస్టులు బందీలుగా జైళ్లల్లో మగ్గుతున్నారు. సిరియాలో బషర్ అలీ అస్సార్ ప్రభుత్వం కుప్పకూలిన తర్వాత అరెస్టులకు గురైన జర్నలిస్టుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. వారంతా బలవంతంగా హత్యలకు గురయ్యారా, లేక జాడ తెలియకుండా పోయారా అనే విషయంలో అన్వేషణ జరుగుతోంది. ఇక మెక్సికోలో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ముఠాల కారణంగా ఈ ఏడాది అనేకమంది జర్నలిస్టులు మరణించారు. ఆందోళన కలిగించే స్థాయిలో ఈ ఏడాది మెక్సికోలో జర్నలిస్టుల మరణాలు పెరిగాయి.

ప్రపంచంలో జర్నలిస్టులకు ప్రమాదకరంగా మారిన దేశాలలో మెక్సికో రెండో స్థానంలో ఉంది. మెక్సికోలో మాదకద్రవ్యాల ముఠాలు మానవ అక్రమ రవాణా, ఉగ్రవాద ముఠాలు ఘోరమైన నేరాలకు పాల్పడుతున్నాయి. గడచిన మూడు సంవత్సరాల కంటే ఈ ఏడాది జర్నలిస్టులకు మెక్సికో అత్యంత ప్రాణాంతక దేశంగా మారింది. ఈ సంవత్సరంలో మెక్సికోలో ఏకంగా తొమ్మిది మంది జర్నలిస్టులు మరణించారు. ప్రపంచంలో హత్యకు గురైన జర్నలిస్టుల్లో 24శాతం మంది మెక్సికోలోనే ఉన్నారు.

# డిజిటల్ చట్టంలోని లోపాలకు బాధ్యులెవరు?

డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం, 2023 కింద డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ రూల్స్, 2025 ఇటీవలి నోటిఫికేషన్‌ను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ఆందోళనతో గమనిస్తోంది. గిల్డ్ గతంలో చట్టంలోని లోపాలను హైలైట్ చేసింది, ఇందులో సమాచార హక్కు పాలనను పలుచన చేయడం, స్పష్టమైన జర్నలిస్టిక్ మినహాయింపు లేకపోవడం వంటివి ఉన్నాయి, కొత్తగా జారీ చేయబడిన నియమాలు జర్నలిస్టులు, మీడియా సంస్థలకు క్లిష్టమైన ప్రశ్నలను పరిష్కరించకుండానే వదిలివేస్తున్నాయి.

జూలై 2025లో, ఐటీ కార్యదర్శి ప్రెస్ బాడీలతో సమావేశం నిర్వహించి, జర్నలిస్టిక్ పని ఐటి చట్టం పరిధిలోకి రాదని హామీ ఇచ్చారు. గిల్డ్, ఇతర మీడియా సంస్థలతో కలిసి, జర్నలిస్టిక్ కార్యకలాపాలను స్పష్టంగా రక్షించడానికి చట్టబద్ధంగా సమర్ధనీయమైన స్పష్టత లేదా సవరణ నిబంధనను జారీ చేయాలని ఐటి మంత్రిత్వ శాఖను కోరింది. సమావేశం తరువాత, సమ్మతి, మినహాయింపులు, డేటా నిలుపుదల, పరిశోధన ప్రజా ప్రయోజనంలో నివేదించడం వంటి అంశాలపై స్పష్టత కోరుతూ 35 ప్రశ్నలు కేస్ ఆధారిత దృశ్యాల వివరణాత్మక సెట్‌ను ఐటి మంత్రిత్వ శాఖకు సమర్పించారు. అయితే, అప్పటి నుండి అధికారిక ప్రతిస్పందన లేదు.

నోటిఫైడ్ నియమాలు ఈ ఆందోళనలను తగ్గించవు. సమ్మతి చుట్టూ ఉన్న అస్పష్టమైన బాధ్యతలు జర్నలిస్టులు, న్యూస్‌రూమ్‌లను సాధారణ నివేదికలకు ఆటంకం కలిగించే సమ్మతి భారాలకు గురిచేసే ప్రమాదం ఉంది. స్పష్టమైన మినహాయింపులు లేదా స్పష్టమైన మార్గదర్శకత్వం లేకుండా, జర్నలిస్టిక్ కార్యకలాపాలను సమ్మతి అవసరమయ్యే "ప్రాసెసింగ్"గా అర్థం చేసుకునే అవకాశం ఉంది, తద్వారా వార్తల సేకరణను చల్లబరుస్తుంది. జవాబుదారీతనం జర్నలిజానికి ఆటంకం కలిగిస్తుంది.

చట్టం సమ్మతి, ప్రాసెసింగ్ అవసరాల నుండి నిజమైన జర్నలిస్టిక్ కార్యకలాపాలను మినహాయించే స్పష్టమైన, వర్గీకృత వివరణను తక్షణమే జారీ చేయాలని ఎడిటర్స్ గిల్డ్ కేంద్ర ఐటి మంత్రిత్వ శాఖను కోరుతోంది. అటువంటి స్పష్టత లేనప్పుడు, గందరగోళం అతిగా పాటించడం పత్రికా స్వేచ్ఛను బలహీనపరుస్తుంది. ప్రజాస్వామ్య సమాజంలో మీడియా ముఖ్యమైన పాత్రను అడ్డుకుంటుంది. డేటా రక్షణ, గోప్యత ముఖ్యమైన లక్ష్యాలు అని గిల్డ్ పునరుద్ఘాటిస్తుంది, అయితే అవి వాక్ స్వేచ్ఛ, ప్రజల తెలుసుకునే హక్కు రాజ్యాంగ హామీతో సమతుల్యం చేయబడాలి.



**Lyndon B. Johnson addressed State crises on 4.1.1965. The Vietnamese War dominated his presidency and rapidly declined his popularity.**

Lyndon B. Johnson featured domestic achievements under his "Great Society" agenda. The reforms addressed civil rights, poverty, healthcare, education, and the environment. Johnson signed the Civil Rights Act of 1964, banning discrimination on race, color, religion, sex, or national origin. The Voting Rights Act of 1965 outlawed discriminatory voting practices like literacy tests, enfranchising millions of African Americans. The Social Security Amendments of 1965 created Medicare for the elderly and Medicaid for low-income individuals, providing healthcare access to millions. His "War on Poverty" launched programs like Head Start, food stamps, Legal Services, and Job Corps to combat economic disadvantage. Johnson passed the Elementary and Secondary Education Act, boosting federal aid to schools serving poor students, and the Higher Education Act for student loans. He established the Dept of Housing and Urban Development and funded urban renewal, rent subsidies, and public works. Environmental laws included the Clean Air Act and Wilderness Act for conservation. The Immigration and Nationality Act of 1965 ended national-origin quotas, reshaping US immigration policy.

# ఒంగోలు నుంచి యుఎన్‌కు ఎదిగిన తొలి తెలుగు జర్నలిస్టు

డాక్టర్ కొప్పరపు నారాయణామూర్తి



కొండపి చెంచయ్య (డిసెంబరు 1915 జూలై 1996) అనే పేరు ఒకప్పుడు ఒంగోలులో ఒక సంచలనం. ఒక ఒంగోలు పౌరుడు అంతర్జాతీయ స్థాయి సంస్థ ఐక్యరాజ్యసమితికి ఎదగడం ఆనాటి ఒంగోలు ప్రజలకు సంభ్రమాశ్చర్యాలలో ముంచేతిందంటే ఎంత మాత్రం ఆశ్చర్యం కాదు. జవహర్‌లాల్ నెహ్రూకు అత్యంత సన్నిహితుడిగా ప్రసిద్ధికెక్కిన ఈయన తెలుగు, ఆంగ్లాలలో అనర్గళంగా ప్రసంగించేవారు, రాసేవారు. ఒకానొక సమయంలో నెహ్రూ వీరిని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యునిగా పోటీ చేయమని అడిగారు. ఈయన రాజకీయాలు, ఎన్నికలు వంటివి తన మనస్తత్వానికి సరిపడవని సున్నితంగా తిరస్కరించారు. అది వారి సంస్కారం. కొండపి చెంచయ్య గొప్ప రచయిత, జర్నలిస్టు బహు గ్రంథకర్త. ఇండియా క్వార్టర్లీ అనే ఆంగ్ల పత్రిక (ఆంగ్ల జర్నల్)కు అసిస్టెంట్ ఎడిటర్‌గా తన ఉ ద్యోగ ప్రస్థానం ప్రారంభించారు. ఈ జర్నల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ సంస్థ అనుబంధ ముద్రణ. కోటంరాజు రామారావు (నాటి నెహ్రూ స్థాపితమైన ఈయన మానస పుత్రిక నేషనల్ హెరాల్డ్ తొలి తెలుగు ఎడిటర్) ఎం చలపతిరావు, దాసు కృష్ణమూర్తి వంటి తెలుగు ప్రముఖ జర్నలిస్టుల కోవలోని వారే కొండపి చెంచయ్య. వీరంతా సమకాలీకులే కాక జవహర్‌లాల్ నెహ్రూ సన్నిహిత బృందంలో సభ్యులు కోటంరాజు రామారావు లాగానే కొండపి చెంచయ్య కూడా ఐక్యరాజ్యసమితి అనేక సంస్థలలో సభ్యుడుగా ఉండి అనేక దేశాలు పర్యటించారు.

కొండపి చెంచయ్య డిసెంబరు 12, 1915లో జన్మించారు. వీరి తండ్రి పేరు కొండపి వెంకట సుబ్బారావు. తల్లి పేరు రాధమ్మ. ఈయన బాల్యం, విద్యాభ్యాసం ఒంగోలులోనే జరిగాయి. ఒంగోలులో ప్రస్తుతం ఉన్న సెంట్రల్ కేఫ్ హోటల్ సందుమూల మీద వారి ఇల్లు ఉండేది. ఆయన ప్రాథమిక విద్య ఒంగోలులోని తోపులోబడిలో చదివారు. ఆ తరువాత 8వ తరగతి వరకు విద్యాభ్యాసం పివిఆర్ మున్సిపల్ స్కూల్లో సాగింది. అప్పట్లో ఈ పాఠశాల తాటాకు పాకలలో ఉండేది. ప్రస్తుతం భవనంలా కనిపించే పాఠశాల 1925లో పిశుపాటి వెంకట రంగయ్య కోర్టు సెంటర్లో స్థలం కొని కట్టించింది. కానీ పివిఆర్ స్కూల్ 1898 నుంచే బండ్లమిట్ట ప్రాంతంలో పనిచేస్తుండేది. తొలుత అది ప్రాథమిక పాఠశాలగా ఐదవ తరగతి వరకే ఆరంభమై క్రమంగా మాధ్యమిక పాఠశాల అయింది మీరు పివిఆర్ మున్సిపల్ స్కూల్లో చదివాక అప్పట్లో ఒంగోలులో ఉన్న ఏకైక మున్సిపల్ స్కూల్లో ఎస్.ఎస్.ఎల్.సి చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై పై చదువులకు నెల్లూరు వెంకటగిరి రాజా వారి కాలేజీకు వెళ్లారు. అక్కడ ఎఫ్ఏ పూర్తిచేసుకుని గుంటూరు ఏసీ కాలేజీలో బిఏ ఆంగ్ల లిటరేచర్‌తో పూర్తి చేశారు. ఎంఎ లా పట్టాను ప్రెసిడెన్సీ కాలేజీ మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి అందుకున్నారు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్‌లో ఇండియా క్వార్టర్లీ జర్నల్‌కు అసిస్టెంట్‌గా చేరకముందు చెంచయ్య అలహాబాద్ లోని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఉండి విదేశాలలోని భారతీయుల స్థితిగతుల గురించి చక్కని పుస్తకం రాశారు. ఈ పుస్తకం పేరు ఇండియన్స్ ఓవర్సీస్ 1838-1949. దీనిని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ వారు 1951లో ముద్రించారు. ఇది ఇంటర్నెట్లో నేటికీ లభ్యం. కొంతకాలం గోపాలకృష్ణ గోఖలే స్థాపించిన భారత సేవా సంఘం సర్వెంట్స్ ఆఫ్ ఇండియాలో పని చేశారు. ఆ తర్వాత సర్తేజ బహదూర్ సప్రూ స్థాపించిన ఇండియా కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ అఫైర్స్ లో అసిస్టెంట్ సెక్రటరీ హోదాలో చేరారు. అదే సంస్థ ఇండియా క్వార్టర్లీ జర్నల్‌కు అసిస్టెంట్‌గా కూడా వ్యవహరించారు. ఈ కాలంలోనే భారత ప్రభుత్వం వారిని అమెరికాలోని యునైటెడ్ నేషన్స్‌లో భారత ప్రతినిధిగా నియమించింది. అలా ఒంగోలు వాడైన కొండపి చెంచయ్య ఐక్యరాజ్యసమితికి చేరారు. ఆ తరువాత ఐరాస కొరియాకు పంపిన అనేక దేశాల ప్రతినిధి బృందంలో భారత ప్రభుత్వ ప్రతినిధిగా కొండపి చెంచయ్య కూడా వెళ్లారు. ఆయన ఈ బృందానికి సలహాదారుగా కూడా పనిచేశారు. 1974 జులైలో రిపబ్లిక్ ఆఫ్ కొరియా వీరికి ఆర్డర్ ఆఫ్ సివిల్ మెరిట్ ప్రధానం చేసింది. ఇది కొరియా ప్రభుత్వం విదేశీయులకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ పురస్కారం అందుకున్న తొలి భారతీయుడు కొండపి చెంచయ్యనే.

అలాగే 1952లో ఐక్యరాజ్యసమితికి భారత ప్రభుత్వం పంపిన ఏడవ ప్రతినిధి బృందానికి కూడా ఈయనే సలహాదారు. ఈ కాలంలోనే మీరు ఢిల్లీ నుంచి అమెరికాకు నివాసం మార్చారు. అమెరికాలో యునైటెడ్ నేషన్స్‌లో సభ్యుడిగా 12 సంవత్సరాలు ఉన్నారు. ఒక తెలుగు వారు యునైటెడ్ నేషన్స్‌కు వెళ్లిన సంగతి బహుశా ఈ తరం వారికి ఎవరికీ తెలిసి ఉ ండదు. వీరంతా యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడం దేశానికి అంతర్జాతీయంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది.

భారతదేశానికి చెందిన అనేక సమస్యలను అంతర్జాతీయ సమాజం దృష్టికి తేవడం ఈ బృందం సాధించిన గొప్ప విజయంగా చెప్పవచ్చు. సెల్ఫ్ గవర్నమెంట్ అండ్

టెరిటోరియల్ ట్రస్ట్ అనే యునైటెడ్ నేషన్స్ భాగానికి 1953-55 మధ్య సెక్రటరీ హోదాలో పనిచేశారు. శిశు సంరక్షణ, పర్యవేక్షణ లక్ష్యంగా ఢిల్లీలోను కొరియా రాజధాని సియోల్‌లోనూ, బీరుట్లోనూ ఐక్యరాజ్యసమితి ప్రతినిధిగా పనిచేశారు. కొండవి చెంచయ్య కేవలం జర్నలిస్టు, డిప్లమాటే కాదు గొప్ప పరిశోధకుడు. ఆయన పరిశోధన చేసి రాసిన రెండు పుస్తకాలు నేటికీ అనేక దేశ విదేశాల పరిశోధకులకు రెఫరెన్స్ వున్తకాలనడం ఎంత మాత్రం అతిశయోక్తి కాదు. ఆసక్తి గలవారు గూగుల్‌లో ఈ పుస్తకాలు చదవచ్చు. వాటి ప్రాముఖ్యతను గూగుల్ నుంచి కూడా తెలుసుకోవచ్చు. ఇండియన్స్ ఓవర్సీస్ 1838-1949, వార్ డిప్లమసి అండ్ స్ట్రాటజీ 1940-45 అనే ఈ పుస్తకాలు నాటి ప్రపంచాన్ని మన కళ్ళ ముందు సాదృశ్యం చేస్తాయి. ఆయన ఇండియన్ ఓవర్సీస్ ఆఫ్ ది యునైటెడ్ నేషన్స్ అనే పరిశోధన వ్యాసాన్ని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్స్ అనే జర్నల్‌కు 1951లో రాశారు. అది కూడా ఇంటర్నెట్లో దొరుకుతుంది. 13 పేజీలు ఉండే ఈ వ్యాసం యునైటెడ్ నేషన్స్‌పై నాటి భారత ప్రజల భావాలకు అర్థం పడుతోంది. ఇండియన్స్ ఓవర్సీస్ 1938-1949 పుస్తకం నాటి బ్రిటిష్ ప్రభుత్వం రెండు శతాబ్దాల పాలనలో ఎంతమంది భారతీయులను ఎక్కడెక్కడికి వలస కార్మికులుగా పంపింది వారెన్ని అగచాట్లు పడుతూ కానని దేశంలో దుర్భర జీవితం వెళ్ళబుచ్చారో చెప్పే తొలి పుస్తకం. డయాస్పోరా పైన ఒక తొలి సాధికార పుస్తకం.

కొండవి చెంచయ్య పదవి విరమణ అంతరం కూడా అనేక మేధో చర్చల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా పియుసిఎల్ అనే ప్రజల ప్రాథమిక హక్కుల కోసం ఏర్పడిన ఒక రాడికల్ సంస్థలో సంస్థతో కలిసి పని చేశారు. ఎమర్జెన్సీ బాధితులకు అండగా నిలవడంలో వివిధ రూపాలలో సేవలు అందించేవారు. హైదరాబాదులో బషీర్‌బాగ్ భారతీయ విద్యా భవన్ ఎదురు సందులో ఉండే వీరు ఎలైట్ అనే ఒక సామాజిక సంస్థలో అనేక సామాజిక విషయాలపై చర్చలు జరిపేవారు. నాటి డిజిపి దొర, రాష్ట్ర స్థాయి చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు ఎస్ఆర్ శంకరన్ లాంటి అధికారులు చర్చల్లో పాల్గొనే ఎలైట్ వర్గం అది. ఆనాటి ఆ చర్చల్లో పాల్గొన్న పోలీస్, ఐఏఎస్ అధికారులు కొంతమంది నేటికీ ఉన్నారు. వారు ఆంగ్లం మాట్లాడుతుంటే సమ్మోహితులమై వినడం తప్ప మరేదీ జ్ఞప్తికి వచ్చేది కాదు. అంత అనర్గళంగా మాట్లాడడం కొండేవికే చెల్లింది. 81 సంవత్సరాలు జీవించిన ఈ మహా మేధావి, రచయిత, పరిశోధకుడు 1996 జూలై 15న తుది శ్వాస విడిచారు. **(పివిఆర్ పురపాలక ఉన్నత పాఠశాల శతజయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 12న కొండవి చెంచయ్య వర్థంతి సంస్మరణ కార్యక్రమ సందర్భంగా)**

# ఫేక్‌న్యూస్ ప్రజాస్వామ్యానికి ముప్పు

నకిలీ వార్తలు ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగిస్తున్నాయని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా, నకిలీవార్తలు చాలా కీలకమైన అంశమని ఆయన లోక్‌సభలో ప్రస్తావించారు. తప్పుదారి పట్టించే సమాచారాన్ని ఇచ్చేవారిపై కఠిన చర్యలు అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా రూపొందించే విడియోలను కట్టడి చేయడానికి అవసరమైన మార్గాలను ప్రభుత్వం అన్వేషిస్తున్నదిని ఆయన తెలియజేశారు. మొత్తం వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నదని అన్నారు. ఎఐ జనరేటెడ్ డీప్‌ఫేక్‌లు దేశ ప్రజాస్వామ్యానికి సవాలు విసురుతున్నాయన్నారు. సోషల్‌మీడియా లోని హానికరమైన కంటెంట్‌ను 36



గంటల్లోపు తొలిగించేందుకు వీలైన నిబంధనను ఇప్పటికే నోటిఫై చేశామన్నారు. చట్టపరమైన చట్రాన్ని మరింత బలోపేతం చేసేందుకు వివరణాత్మకంగా వివరించిన నిషికాంత్ దూబె నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని మోడీ హయాంలో డిజిటల్ ఇండియాకు ప్రాధాన్యత పెరిగిందిని, పారదర్శకతను పెంచుతూ ఈ ప్రయోజనాలను కాపాడుకోవాలని ఆయన చెప్పారు. ఫేక్‌న్యూస్ ప్రజాస్వామ్యానికి ఎంతగానో నష్టం చేస్తాయని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో భాగంగా జరిగే ఎలాంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కునేందుకు తాను సంసిద్ధంగా ఉన్నాయని అశ్విన్ స్పష్టం చేశాఋ. సమాజానికి నష్టం కలిగి,చే ఫేక్‌న్యూస్‌ను దూరం పెట్టేందుకు అందరూ సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ఈ ధోరణిని అరికట్టేందుకు తన వంతు ప్రయత్నం ఎల్లప్పుడూ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్నికలవేళ బంగ్లాదేశ్ జర్నలిస్టుల్లో భయాందోళన

బంగ్లాదేశ్‌లో ప్రతిష్టాత్మక సార్వత్రిక ఎన్నికలకు సన్నాహాలు, బహిరంగ సభలు, రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్న సమయంలో ఆదేశ జర్నలిస్టుల్లో భయాందోళన పెరుగుతోంది. 13వ జాతీయ పార్లమెంటుకు జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వార్తల కవరేజీలో అన్ని విధాలుగాను తమపై దాడులు పెరుగుతాయని 89శాతం జర్నలిస్టులు ఆందోళన చెందుతున్నారని ఒక అధ్యయన నివేదిక వెల్లడించింది. 90శాతం వేధింపులు, హింస, బెదిరింపులు రాజకీయ వర్గాల నుంచే వస్తాయని అధ్యయనంలో జర్నలిస్టులు తెలియజేశారు. చట్టపరమైన భద్రత సంస్థల నుండి మతఛాందసవాద శక్తుల నుండి కూడా ఈ బెదిరింపులు వస్తాయని జర్నలిస్టులు తెలియజేశారు. ఎక్కువ అపాయం, తక్కువ సన్నద్ధత బంగ్లాదేశ్ 2026 ఎన్నికల్లో జర్నలిస్టుల భద్రత అనే అంశంపై ఈ అధ్యయనం చేశారు.

సాంకేతిక యుగంలో జర్నలిస్టుల భద్రత, సాంకేతికపరమైన భద్రత అనే పేరు గల సంస్థ స్వీడన్ ఫోజో మీడియా సంస్థ, స్వీడిష్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ కో–ఆపరేటివ్ ఏజెన్సీల సంయుక్త సహకారంతో ఈ అధ్యయనం చేసి నివేదికను విడుదల చేసింది. డైలీ స్టార్ పత్రిక కార్యాలయంలో ఈ నివేదికను విడుదల చేసిన సందర్భంగా జరిగిన సభలో పలువురు సంపాదకులు, సీనియర్ మేనేజర్లు ప్రసంగించారు. డిజిటల్లి రైట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

## లైంగిక దాడుల భయం కొత్త నివేదిక వెల్లడి

మిరాజ్ అహ్మద్ చౌదరి ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని 19 జిల్లాల్లో 21 మంది సీనియర్ జర్నలిస్టులను చాలా లోతుగా ఇంటర్వ్యూ చేసినప్పుడు ఈ విషయాలు వెల్లడయ్యాయన్నారు. దేశ రాజకీయాలలో చాలా తీవ్రమైన విభజన ఏర్పడిందని ఈ పరిస్థితుల్లో జర్నలిస్టులపై భౌతిక దాడులకు అతీతంగా అనేక రకాలుగా దాడులు జరుగుతాయన్న భయాందోళన వ్యక్తం చేసినట్లు చౌదరి తెలిపారు. తీవ్రమైన పరుష పదజాలంతో తిట్లు ఎదురయ్యే ప్రమాదం ఉందని 76శాతం జర్నలిస్టులు అధ్యయనంలో పేర్కొన్నారు. 71శాతం జర్నలిస్టులు తమను భయపెట్టి బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే ఈ అధ్యయనంలో ప్రత్యేకాంశం ఏమిటంటే 50శాతం మహిళా జర్నలిస్టులు తమను లైంగికంగా బెదిరించి భయపెట్టే ప్రమాదం ఉందని చెప్పగా 40శాత, మహిళా జర్నలిస్టులు తమపై లైంగిక దాడులు జరిగే ప్రమాదం ఉండవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ వేధింపులపై ఈ అధ్యయనం ముందస్తు హెచ్చరిక చేసింది. తమను, తమ న్యూస్ రూములను లక్ష్యంగా చేసుకొని డిజిటల్ మార్గాలలో దుష్ప్రచారం చేసే అవకాశాలు ఉన్నాయని 75శాతం జర్నలిస్టులు అభిప్రాయం వ్యక్తం చేయగా తమ వార్తలను హ్యాకింగ్ చేసే ప్రమాదం ఉందని 65శాతం జర్నలిస్టులు అధ్యయన బృందాలకు తెలియజేశాయి.

అనర్హులు జర్నలిస్టులుగా తిరుగుతున్నారు

అనేకమంది అనర్హులు జర్నలిస్టులమని చెప్పుకుంటూ తిరుగుతున్నారని, పత్రికలు నడుపుతున్నారని ఢాకా ట్రిబ్యునల్ సంపాదకుడు రియాజ్ అహ్మద్ విమర్శించారు. జర్నలిస్టులకు బెదిరింపులపై అధ్యయన నివేదికలను విడుదల చేస్తున్న సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ జర్నలిజం తెలియని వారు, అనర్హులు టీవీ స్టేషన్లు నడుపుతున్నారని, పత్రికలు పెట్టి వార్తలు ప్రచురిస్తూ జర్నలిస్టుగా చలామణి అవుతున్నారని విమర్శించారు. చాలా మంది మీడియా యజమానులు జర్నలిస్టుల భద్రత గురించి ఎక్కడ ఆరా తీయడం లేదని, సమస్యను పట్టించుకోవడంలేదని, అధ్యయనం చేయడం లేదని విమర్శించారు.వ్యాపార ప్రయోజనాలకు ఇస్తున్న ప్రాధాన్యం తమ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల యాజమాన్యాలు శ్రద్ధ వహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ఈ వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులు తమను తాము సంస్కరించుకోవాలని అందుకోసం ఒక స్వీయ విప్లవం సాధించాలని సూచించారు.

# అక్రిడిటేషన్ గుర్తింపు కార్డు మాత్రమే!

**- జర్నలిస్టుల పట్టా కానే కాదు**
**- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే**
**- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే**
**- జర్నలిస్టులెవరో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లే**

జర్నలిస్టులు స్టేటస్ సింబల్‌గా భావించే అక్రిడిటేషన్ కార్డుల జారీ విషయంలో ముందు ఎన్నడూ లేనివిధంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో అక్రిడిటేషన్ కార్డుల అంశం వివాదస్పదంగా మారింది. తమ హక్కుల సాధనకోసం జర్నలిస్టులు రోడ్డుమీదకు వచ్చి ఆందోళనలు చేసే స్థాయికి దిగజారింది. అక్రిడిటేషన్ అనేది జర్నలిస్టుల హక్కు అనే విషయాన్ని పాలకులు విస్మరించడం వల్లే నేడు డిమాండ్‌గా మారింది.

అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది.

ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడిటేషన్లు ప్రవేశపెట్టింది. రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడిటేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను వేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు, ఉచిత వైద్యసేవలు అందిస్తామంటూ ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడిటేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉందని చెప్పకతప్పదు. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడిటేషన్ అనేది పాలకులకు ఓ కంచెలా పనిచేస్తోంది.

గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడిటేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు కొందరు జర్నలిస్టుల యూనియన్ల ముసుగులో ఉన్న తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడింది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషయం కక్కుతూ వస్తున్నారు. అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చ తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు.

అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరవరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడిటేషన్ ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనేది ప్రశ్న వేయాల్సి వస్తే నిజాలు రాసేవారంతా పాత్రికేయులే.

సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడిటేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడిటేషనికు దరఖాస్తు చేయనివారు ఇప్పటికీ ఎందరో గొప్ప పాత్రికేయులు ఉన్నారు.

దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్ని ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడిటేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని కొందరు పెద్దలు చెప్పడం నిజంగా సిగ్గు చేటు.

| | | | | |
|---|---|---|---|---|
| 3 | c | The Representatives of Registered Small & Medium daily newspapers Associations, Andhra Pradesh.<br>-Upto two (02) Members | 1. Small and Medium Daily Newspapers Association,<br><br>Regd. No. 17/2023 (old Regd. No. 3297/1995) | **Member** |
| | | | 2. Small and Medium Newspapers Association of Andhra Pradesh (SMNAAP),<br>Regd. No. 134/2018 | **Member** |
| 4 | e | The Representatives of the Registered Electronic Media Journalists Associations<br>- Two (02) Members | 1. A.P. Electronic Media Journalists Association (APEMJA), Regd. No. H-62 | **Member** |
| | | | 2. Andhra Pradesh Broadcast Journalists Association (APBJA), Regd. No. H-111 | **Member** |
| 5 | f | The Representative of the Registered Photo Journalists Associations<br>-One (01) Member | Andhra Pradesh Photo Journalists Association (APPJA),<br>Regd. No. H-31 | **Member** |
| 6 | n | The Addl. Director, I&PR Dept.<br>(If the Director/ Addl. Director post is vacant, the officer who heads the Media Relations Section not below the rank of Joint Director) | Addl. Director / Joint Director | **Member-Convener** |

2. The Director, Information & Public Relations, A.P., Vijayawada shall take necessary action accordingly.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)**

S SURESH KUMAR

PRINCIPAL SECRETARY TO GOVERNMENT (POLITICAL) FAC

To

The Director, Information & Public Relations, A.P., Vijayawada.

All the Regional Joint Directors / Deputy Directors / Assistant Directors of I&PR Department.

All the Members through the Director, I&PR., A.P., Vijayawada.

All the District Collectors in the State of Andhra Pradesh.

Copy to:

OSD to the Hon'ble Minister, I&PR., A.P.

PS to the Prl.Secretary to Government (Political).

SC/SF (3075480)

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటీ సర్టిఫికెట్లు అవసరం లేదు. కేవలం నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడానే లేదు. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపే అక్రిడిటేషన్. అక్రిడిటేషనుకు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే కొందరు అధికారులు అక్రిడిటేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది.

జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాదనలేం. అయితే ఎవరో కొందరు సూడో జర్నలిస్టులు చేసే అనైతిక వ్యవహారాలతో మొత్తం పాత్రికేయ వృత్తినే కించపర్చడం, కట్టడి చేయాలని చూడటం పాత్రికేయ వృత్తికి గొడ్డలిపెట్టువంటిదే. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే చర్యలే. అయితే ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రిడిటేషన్ ఉంటే నిజమైన జర్నలిస్టు అని ఎవరైనా చెప్పగలరా?

అక్రిడిటేషన్ ఉంటే ఎలాంటి నైతిక విలువలు లేకుండా పాత్రికేయ వృత్తిలో కొనసాగవచ్చా? అక్రిడిటేషన్ ఉంటే హెల్మెట్ లేకున్నా వాహనాల్లో ప్రయాణించవచ్చా? అలా ప్రయాణించే సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడితే గాయాలు కావా? రక్తం కారదా? అక్రిడిటేషన్ ఉంటే ప్రభుత్వాలు, నేతల మీద దుష్ప్రచారాలు చేయవచ్చా? అక్రిడిటేషన్ ఉన్నవారు రాసేదంతా నిజమేనా? ఇలా అనేక ప్రశ్నలకు నేటి పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలి. అలా చెప్పినప్పుడే అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టని లేకుంటే నకిలీ అని ప్రకటించే హక్కు ఉంటుంది. లేదంటే పాలకుల మెప్పుకోసమే లేక తమకు కొరకరానివారిని అంతమొందించడానికి చేస్తున్న ప్రయత్నంగా మాత్రమే చూడాల్సి ఉంటుంది.

ఇదంతా ఒక ఎత్తయితే ఓ పత్రికనో లేక యూట్యూబ్‌నో లేక వెబ్‌సైట్‌నో నిర్వహించాలంటే కొన్ని అనుమతులు ఉంటాయి. అవేమీ క్లిష్టమైనవేమీ కావు. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పత్రికా రంగానికి అమితమైన స్వేచ్ఛ ఉన్నది. అయితే స్వేచ్ఛ పేరిట అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడానికి దానికి సంబంధించిన చట్టాలున్నాయి. అంతే తప్ప ఎవరో ఒకరిని ఇరుకున పెట్టడానికో, అంతమొందించడానికో మొత్తం పాత్రికేయ వృత్తినే కట్టడి చేసే హక్కు అటు పాలకులు ఇటు అధికారులకు లేదు. అలా ఉందని భావించాలని చూస్తే అంతకన్నా మూర్ఖత్వం, అవివేకం మరొకటి ఉండదు. ప్రతి వ్యవస్థలో మంచీ చెడు ఉన్నట్లు పాత్రికేయంలో కూడా మంచీ చెడు ఉన్నాయి.

ఆ విషయాన్ని మరిచి అక్రిడిటేషన్లు అనే కార్డును ఉపయోగించి మొత్తం పాత్రికేయ వృత్తినే భయాందోళనలకు గురిచేస్తామని చూడటం అప్రజాస్వామికమే. ఈ వ్యవహారాన్ని ఏ పాత్రికేయుడు, ప్రజాస్వామ్యవాదులు హర్షించరు. ఈ విషయాన్ని గుర్తెరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**అక్రిడిటేషన్ ఉంటేనే జర్నలిస్టా.. ఈ భావన తొలగాలి...!**

మీడియా రంగంలో పని చేయాలంటే అందరూ అడిగేది 'అక్రిడిటేషన్. కొందరైతే కేవలం అక్రిడిటేషన్ కోసమే మీడియా రంగంలోకి వచ్చే వారు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. భారత చట్టాల్లో ఆర్టికల్ 19ఎ(1) ప్రకారం ప్రతీ ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు అనేది ఉంటుంది. ఎవరైనా సరే వారికి తెలిసిన సమాచారాన్ని పది మందితో పంచుకోవచ్చు. అది కూడా నిబంధనలకు లోబడి మాత్రమే ఉండాలి. గతంలో అక్రిడిటేషన్లకు బాగా విలువ ఉండేది. అక్రిడిటేషన్ ఉంటేనే రిపోర్టర్‌గా భావించే వారు. సభలు, సమావేశాలకు అక్రిడిటేషన్లకే ఐడీగా గుర్తించే వారు. ఈ సంప్రదాయం ఇప్పటికి కూడా కొనసాగుతుంది. అయితే అక్రిడిటేషన్ కన్నా.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసే పిఆర్‌బిఐ సర్టిఫికెట్‌కే ఎక్కువ విలువ ఉంటుంది.

గతంలో ప్రింట్ మీడియా ఎక్కువగా హవా చలాయించేది. అప్పుడు ఆర్ఎన్ఐ సర్టిఫికెట్ ఉండేది. దీని ఆధారంగానే ఆ సంస్థలో పని చేసే వారికి అక్రిడిటేషన్లు ఇచ్చేవారు. కానీ రాను రాను టీవీ ఛానళ్లు పెరిగాయి.. వాటితో పాటు ఇప్పుడు వెబ్ మీడియా మరింత ముందుకు వచ్చింది. దీంతో అందరి దృష్టి ఆర్ఎన్ఐ సర్టిఫికెట్‌పై పడింది. దీని గురించి తెలుసుకోవడం మొదలు పెట్టారు.

ముఖ్యంగా చెప్పాలంటే కొందరికి అక్రిడిటేషన్ ఉన్న వారిని మాత్రమే జర్నలిస్టుగా గుర్తించరాదు. పత్రికలో, ఛానల్‌లో, వార్తలు ప్రసారం చేసే లోకల్ కేబుల్‌లో, న్యూస్ ఏజన్సీలో పనిచేస్తూ సమాచారం సేకరించేవారందరూ జర్నలిస్టులే. అక్రిడిటేషన్ కార్డులు కొందరికి పరిమితం చేస్తే వార్తా సంస్థలు తమ సంస్థలో పనిచేసే జర్నలిస్టులందరికీ గుర్తింపుకార్డులు ఇస్తాయి. ప్రభుత్వం నుంచి అక్రిడిటేషన్ పొందాలంటే రాష్ట్ర కేంద్రంలో ఐదేళ్ళపాటు జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉండాలి. జిల్లాల్లో మూడేళ్లపాటు జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉండాలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జర్నలిస్టుగా గుర్తింపునకు రాసే వార్తలే ప్రామాణికం. కాబట్టి జర్నలిజంలోకి రావాలనుకునే వారు అక్రిడిటేషన్‌ను కాదు.. 'కలం'ను నమ్ముకొని రావాలి. ఒక్క కలంను నమ్ముకుంటే చాలు.. అక్రిడిటేషన్లు మన కాళ్ల వద్దకు వస్తాయి. - అనుభవ పాత్రికేయుడు

# న్యూస్ ఛానళ్ల ఇష్టా రాజ్యం

## 416 ఫిర్యాదులు 12 సందర్భాల్లోనే జరిమానాలు
## సంస్థ పనితీరుపై సర్వత్ర ఆందోళన

భారత్‌లో టీవీ న్యూస్ ఛానళ్ల ప్రవర్తన తీరుపై గత ఐదేళ్లలో 400కు పైగా ఫిర్యాదులు వచ్చినా కేవలం 12 సందర్భాల్లోనే జరిమానాలు విధించబడ్డాయి. న్యూస్ బ్రాడ్కాస్టింగ్ డిజిటల్ స్టాండర్డ్స్ అథారిటీ ప్రభావం తగ్గింది అనడానికి ఇది ఒక ఉదాహరణ. నిబంధనలను ఉల్లంఘించారని పలు ప్రధాన వార్తా చానల్లో ప్రసారాలపై ఎన్ బి డి ఎస్ ఏ ముందుకు ఫిర్యాదులు వచ్చినా తప్పు చేసిన ఛానళ్లపై చర్యలు తీసుకోకుండా కేవలం నియమాలను గుర్తు చేయడానికి పరిమితమైంది. కఠినమైన శిక్షలు మాత్రం అరుదుగా కనిపిస్తున్నాయి. ఈ సంస్థ పనితీరుపై విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో టెలివిజన్ న్యూస్ రంగానికి స్వీయ నియంత్రణ సంస్థగా ఏర్పడిందే ఎన్ బి డి ఎస్ ఏ. అయితే ఎన్ బి డి ఎస్ ఏ పనితీరు మాత్రం ఆశించినంతగా కనపడటం లేదు. నిబంధనలను ఉల్లంఘిస్తూ వార్తా కథనాలను ప్రసారం చేస్తున్న న్యూస్ ఛానళ్లపై కొరడా ఝుళిపించడం లేదు. వాటిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎన్ బి డి ఎస్ ఏ వెనుకాడుతోందని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సంస్థ తీరు కొన్ని న్యూస్ ఛానళ్లకు బలాన్ని ఇస్తున్నదని తమకిష్టమైన రీతిలో వార్తా కథనాలను ప్రసారం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఎన్ బి డి ఎస్ ఏ ట్రాక్ రికార్డు ఆందోళనకరంగా ఉన్నది. 2019 నుంచి 5 ఏళ్లలో భారత్‌లోని పలు చానళ్లపై 416 ఫిర్యాదులు నమోదు అయ్యాయి. నిబంధనలను ఉల్లంఘిస్తూ ద్వేషాన్ని రగిలించేలా మత విద్వేషాలు పెంచేలా మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటూ ప్రసారాలు చేస్తున్నాయంటూ భారత ప్రధాన టీవీ ఛానళ్లపై ఈ ఫిర్యాదులు అందాయి. వీటిలో 12 సందర్భాల్లోనే ఎన్ బి డి ఎస్ ఏ జరిమానాలు విధించటం గమనార్హం. ఇక ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఈ సంస్థ ముందుకు 26 ఫిర్యాదులు వచ్చాయి. అయితే ఇందులో తొమ్మిది కేసుల్లో స్పష్టమైన కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉల్లంఘనలో ఉన్నాయని ఎన్ బి డి ఎస్ ఏ గుర్తించింది.

### హెచ్చరికలకే పరిమితం

తమ ముందుకు వచ్చిన ఫిర్యాదుల విషయంలో కఠిన శిక్షలు విధించడంలో ఎన్ బి డి ఎస్ ఏ విఫలమవుతున్నది. కేవలం హెచ్చరికలకే పరిమితమవుతున్నది. సందర్భాలను మదరసాలను ఉగ్రవాదంతో అనుసంధానం చేయడం, ముస్లింలపై దుష్ప్రచారాలు వారిపై ద్వేషం పెరిగేలా ప్రసారాలు, చర్చలు, ఓటర్లను మతకోణంలో ఆలోచించేలా ప్రోత్సహించే కథనాలు ఇవన్నీ ఏ ఎన్ బి డి ఎస్ ఏ దృష్టికి వచ్చాయి. అయితే విడియోలు కథనాలను తొలగించాలంటూ ఆర్డర్లను జారీ చేయడం వరకే అది పరిమితమవుతున్నది. మరికొన్ని సందర్భాలలో విడియోలను ఎడిట్ చేయాలంటూ ఆదేశించింది. మిగతావన్నీ కేవలం నియమాలను గుర్తుచేయడం వరకే పరిమితమైంది. తప్పులను పునరావృతం చేసిన చానళ్లు కూడా జరిమానాలు తప్పించుకున్నాయి. స్వీయ నియంత్రణ వ్యవస్థకు విశ్వసనీయతను తీసుకురావడం కోసం ఎన్ బి డి ఎస్ ఏ కు కఠినమైన అధికారాలు ఉన్నాయి. 25 లక్షల వరకు జరిమానా, ఒక వారం ప్రోగ్రాం సస్పెన్షన్, యాంకర్‌ను నెలపాటు ఆఫ్-ఎయిర్ చేయడం. క్షమాపణలు కోరడం వంటివి అందులో ఉన్నాయి. కానీ ఇవేవీ అమల్లో మాత్రం కనబడడం లేదని విశ్లేషకులు అంటున్నారు. ఇది ఎన్‌బిడిఎస్ఎ తన అసలు బాధ్యతలు నుంచి వెనక్కు తగ్గడమేనని చెప్తున్నారు.

**Mao on 5.1.1930 wrote an essay titled "A single spark can start a prairie fire" to criticize cadres not creating rural revolutionary base areas.**

**"A single spark can start a prairie fire" is an old Chinese saying. It was later made famous worldwide by Mao Zedong's 5.1.1930 political essay of the same title. Modern explanations trace the concept to the ancient classic Book of Documents and note its later use by Ming dynasty statesman Zhang Juzheng, who used the wording to warn that small causes can trigger large social upheavals. Mao's essay, arguing that small, scattered revolutionary forces in rural China could grow into a nationwide revolutionary "prairie fire." Mao used it as a metaphor to counter pessimism in the Communist Party by stressing that weak revolutionary forces could inevitably expand.**



# ఆ జర్నలిస్టులను విడుదల చేయండి

జైల్లో ఉన్న జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ జర్నలిస్టుల రక్షణ కమిటీ (సిపిజే) ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాసింది. డిసెంబర్ 10 అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ సందర్భంగా జర్నలిస్టుల అంశంపై దృష్టి సారించాలని ఆ లేఖలో కోరింది. జర్నలిస్టులపై నిరంతర నిర్బంధం, వేధింపులు ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశం మూడవ ప్రపంచ దేశాలకు గొంతుగా ఉన్న భారత దేశ ఖ్యాతిని దెబ్బతీసే ప్రమాదం ఉంది అని సిపిజే ఆ లేఖలో పేర్కొంది.

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత్‌లో ఖైదు చేయబడిన జర్నలిస్టులను వారి కుటుంబాలతో తిరిగి కలుసుకునేలా ప్రతీకార చర్యలకు భయపడకుండా వారి పని స్వేచ్ఛగా కొనసాగించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపింది. భారతదేశ భద్రత, ఉగ్రవాద వ్యతిరేక, రాష్ట్రస్థాయి క్రిమినల్ ఆరోపణలతో జార్ఖండ్‌కి చెందిన రూపేష్ కుమార్ సింగ్ అనే స్వతంత్ర జర్నలిస్టును బంధించింది. ఆయన పట్నాలోని ఆదర్శ్ సెంట్రల్ జైల్లో మూడేళ్లకు పైగా శిక్ష అనుభవిస్తున్నారు. ఆయనకు అధిక కొలెస్ట్రాల్ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ వైద్యం అందించడం లేదని, తగిన ఆహారం ఇవ్వలేదని, బయటకు రాకుండా ఎక్కువ గంటలు సెల్ లోనే నిర్బంధించారని కుటుంబ సభ్యులు తెలిపినట్లు సిపిజే వివరించింది. మరో జర్నలిస్టు ఇర్ఫాన్ మేరాజ్ ది అదే పరిస్థితి అని తెలిపింది. 2021-23 మధ్య భారత దేశంలో జైలు శిక్ష అనుభవిస్తున్న జర్నలిస్టుల సంఖ్య గరిష్ట స్థాయి ఏడు నుండి తగ్గినప్పటికీ 2014 నుండి సుమారు 15 మంది జర్నలిస్టులపై ఉప చట్టం కింద దర్యాప్తు జరిగిందని తెలిపింది.

## ప్రధాని మోడీకి సీపీజే లేఖ

భారతదేశం అంతర్జాతీయ పౌర, రాజకీయ హక్కుల వడంబడికపై సంతకం చేసిందని తన అంతర్జాతీయ దేశీయ మానవ హక్కుల బాధ్యతలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19(1)ఏ కింద వాక్ స్వాతంత్రం, భావ ప్రకటన స్వేచ్ఛకు హామీ ఇస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడంలో స్వతంత్ర పత్రికా యంత్రాంగం పోషించే కీలకపాత్రను గతంలో వచ్చిన ప్రభుత్వాలు గుర్తించాయని వెల్లడించింది. 'ప్రధాని గారు ప్రజాస్వామ్యం మన డిఎన్ఏ లోనే ఉందని మొత్తం దేశం ప్రాథమిక ప్రజాస్వామ్య సూత్రాలపై నడుస్తుందని మీరు చెప్పారు. జర్నలిస్టులు ధైర్యంగా వాస్తవాలు నివేదించే హక్కుతో సహా ఈ విలువలను నిలబెట్టాలని మీ ప్రభుత్వాన్ని కోరుతున్నాం' అని సిపిజే స్పష్టం చేసింది.

ఈ ఏడాది వందకు పైగా దేశాల నుంచి 1500 మందికి పైగా జర్నలిస్టులు సిపిజేకి సంఘీభావం ప్రకటించారు. ప్రపంచంలోని పలు ప్రభుత్వాలు ముఖ్యంగా భారతదేశం జర్నలిస్టులపై క్రూరమైన చట్టాలు వినియోగించటాన్ని ఆపాలని పత్రికలపై దాడులను అడ్డుకోవాలని నిందితులకు శిక్ష విధించకుండా స్వేచ్ఛగా వదిలివేయడాన్ని అంతం చేయాలని కోరింది.




Mussolini, on 3.1.1925, dissolved parliament and declared himself Dictator of Italy taking the title 'Il Duce' (leader).

Mussolini founded the Italian Fascist Party and was called 'Il Duce' (the leader). As Il Duce, he ruled Italy from 1922 till his dismissal in 1943 following Italy's collapse in World War II. Mussolini organized the March on Rome in 1922 and was appointed prime minister, the youngest in history until Matteo Renzi's appointment in 2014. Following this he destroyed the opposition forces. Aspiring to create a totalitarian state, he established dictatorial authority by legal and extraordinary means. In strong alliance with Hitler's Nazi Germany, Mussolini sought to establish his own empire. He annexed Abyssinia (Ethiopia) and joined the war on the side of Germany in 1940, just prior to the Fall of France. Italy did not have the military capability to conduct a lengthy war with the US and the British Empire. It suffered disasters in Russia, North Africa and Sicily, which the Allies occupied, followed by Italy itself. Dismissed by the govt, Mussolini was rescued from house arrest by German paratroopers and put in charge of a client state in Northern Italy till 1945. Attempting to escape at the end of the war, Mussolini was captured, executed and hung upside down in public.

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

GA (I&PR) Dept., - Andhra Pradesh State Media Accreditation Rules, 2025 - Constitution of State Media Accreditation Committee (SMAC) – Orders – Issued.

---

**GENERAL ADMINISTRATION (I&PR) DEPARTMENT**

**G.O.Ms.No.2410** **Dated:17.12.2025**

**Read the following:**

1. G.O.Ms.No.84, GA (I&PR) Dept., Dated:19.08.2025.
2. From the Director, I&PR, A.P., Vijayawada Lr.No.005222 /MR/ 2024, Dated:16.12.2025.

-0-

ORDER:

In the circumstances stated by the Director, I&PR, A.P., Vijayawada Government after careful examination hereby constitute the State Media Accreditation Committee (SMAC) as per Rule 3(1) of the Andhra Pradesh State Media Accreditation Rules, 2025 with the following Media Associations /Unions as hereunder:

**State Media Accreditation Committee (SMAC)**

| Sl. No | Category under Rule3(1) of A.P.State Media Accreditation Rules, 2025 | | | |
|---|---|---|---|---|
| 1 | a | The Director / Commissioner, Information and Public Relations Department | | **Chairman** |
| 2 | b | The Representatives of Registered Print Journalist Unions operating in the state of AP (One representative from each union).<br>- Up to five(05) members. | 1. Andhra Pradesh Union of Working Journalists (APUWJ), Regd. No. B-451 | **Member** |
| | | | 2. Andhra Pradesh Working Journalists Federation, Regd. No. H-100 | **Member** |
| | | | 3. Andhra Pradesh Media Federation (APMF), Regd. No. H-160 | **Member** |
| | | | 4. Andhra Pradesh Journalist Forum (APJF), Regd. No. H-184 | **Member** |
| | | | 5. Journalist Association of Andhra Pradesh (JAAP) B-2247<br>**--Kept in abeyance-** | **Member** |

# 16 ఏళ్ల లోపు వారికి సోషల్ మీడియా నిషేధం

**అమలుకు ఆస్ట్రేలియా తరహా చట్టాన్ని పరిశీలించాలి**

**చిన్నారుల రక్షణే లక్ష్యమన్న మద్రాస్ హైకోర్టు**

దేశంలో చిన్నారుల సామాజిక మాధ్యమాల వినియోగంపై మద్రాస్ హైకోర్టు మధురై బెంచి అత్యంత కీలకమైన వ్యాఖ్యలు చేసింది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన చట్టం తరహాలో భారతదేశంలో కూడా 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలించాలని సూచించింది. ఇంటర్‌నెట్లో అశ్లీల చిత్రాలు సులభంగా లభిస్తున్నాయని ఇది చిన్నారుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేస్తూ ఎస్ విజయ్ కుమార్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జి జై చంద్రన్, జస్టిస్ కేకే రామకృష్ణన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మార్గదర్శకాలను వెలువరించింది. ఆస్ట్రేలియా మోడల్ ఏమిటి? ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆన్‌లైన్ సేఫ్టీ అమెండ్మెంట్ సోషల్ మీడియా మినిమం ఏజ్ బిల్లు 2024ను ఆమోదించింది. దీని ప్రకారం 16 ఏళ్లలోపు పిల్లలు ఎక్స్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో అకౌంట్లు తెరవడంపై పూర్తి నిషేధం ఉంది. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా సోషల్ మీడియా సంస్థలకు దాదాపు 50 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల సుమారు 275 కోట్ల వరకు జరిమానా విధిస్తారు. అయితే ఈ చట్టం పిల్లలను లేదా తల్లిదండ్రులను శిక్షించదు. బాధ్యతను పూర్తిగా కంపెనీల పైనే ఉంచుతుంది. ఇదే తరహా చట్టం భారత్‌లో కూడా అవసరమని హైకోర్టు అభిప్రాయపడింది.

**ధర్మాసనం చేసిన ప్రధాన సూచనలు ఇవి.**

**పేరంటల్ కంట్రోల్ విధిగా ఉండాలి**

పిల్లలు ఉపయోగించే ప్రతి డిజిటల్ పరికరంలోనూ పేరంటల్ కంట్రోల్ ఫీచర్ లేదా యాప్ ఉండేలా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు చర్యలు తీసుకోవాలి. వినియోగదారుల స్థాయిలో నియంత్రణ ఉన్నప్పుడే అశ్లీల క్యాప్ వెబ్‌సైట్లను అడ్డుకోవడం సాధ్యమవుతుందని కోర్టు స్పష్టం చేసింది.

**కమిషన్ల బాధ్యత**

బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు కేవలం పాఠశాలలకే పరిమితం కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు ఇంటర్నెట్ ముప్పుపై అవగాహన కల్పించాలని ఆదేశించింది. దీనికోసం కేంద్ర, రాష్ట్ర కమిషన్లు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కోరింది.


**చట్టం వచ్చేవరకు ప్రత్యామ్నాయం**

కేంద్ర ప్రభుత్వం ఆస్ట్రేలియా తరహా చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తూనే అప్పటివరకు అందుబాటులో ఉన్న అన్ని ప్రసార మాధ్యమాల ద్వారా చిన్నారులకు ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించాలి.

**వ్యక్తిగత డేటా రక్షణ**

భారత్‌లో ఇప్పటికే అమల్లోకి వస్తున్న డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023 ప్రకారం 18 ఏళ్ల లోపు వారు సోషల్ మీడియా అకౌంట్లు తెరవాలంటే తల్లిదండ్రుల అనుమతి తప్పనిసరి. అయితే 16 ఏళ్ల లోపు వారికి పూర్తి నిషేధం విధించాలనేది హైకోర్టు తాజా సూచన సారాంశం. సాంకేతికత ఎంత వేగంగా పెరుగుతున్నా చిన్నారుల రక్షణ విషయంలో అధికారులు తగినంత బాధ్యతగా వ్యవహరించడం లేదని న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. యు ఆర్ ఎల్‌లు మార్చుకుంటూ అశ్లీల వెబ్‌సైట్లు నిరంతరం అందుబాటులో ఉంటున్నాయని వీటిని అరికట్టడంలో యూజర్ అండ్ కంట్రోల్ అత్యంత కీలకమని ధర్మాసనం స్పష్టం చేస్తూ పిటిషన్‌ను పరిష్కరించింది.

# గుండెపోటుతో జర్నలిస్టు దామోదర్ మృతి



హైదరాబాద్‌లోని జీడిమెట్ల పారిశ్రామిక వాడలో విధినిర్వహణలో ఉన్న జర్నలిస్టు దామోదర్ గుండెపోటుతో ఆకస్మికంగా చనిపోయారు. కెటిఆర్ హాజరైన ఒక కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు దామోదర్ అక్కడకు వెళ్లి హఠాత్తుగా అనారోగ్యం పాలయ్యారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జర్నలిస్టుల సాయంతో జీడిమెట్ల పోలీసులు దామోదర్‌ను హుటాహుటిన షాపూర్ నగర్ లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగా ఆయన తుది శ్వాస విడిచారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. దామోదర్ మృతికి నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎం ఏ రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. దామోదర్ మరణవార్త తెలిసిన వెంటనే ఆయనతో పాటు పనిచేస్తున్నవారితో పాటు రాజకీయ నాయకులు తమ నివాళులు అర్పించారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ దిగువ తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

**1.** అన్ని జిల్లా శాఖలు వారం రోజుల్లోపుగా సభ్యత్వ జాబితాలను పంపించాలని సమావేశం నిర్ణయించింది.

**2.** ఫిబ్రవరి రెండోవారంలోపుగా జిల్లాల మహాసభలన్నింటినీ పూర్తి చేయాలని కార్యవర్గం జిల్లా శాఖలకు ఆదేశించింది. జిల్లాల మహాసభలు పూర్తిచేయని, జాబితాలను పంపించని జిల్లాలకు రాష్ట్ర కార్యవర్గంలో ప్రాతినిధ్యం పొందేందుకు వీలుండదని స్పష్టం చేసింది.

**3.** విజయవాడలో డిసెంబరు నెలాఖరులోగా డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటక్షన్ యాక్ట్ పై న్యాయకోవిదులు, సీనియర్ జర్నలిస్టులతో కలిపి సదస్సు ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

**4.** రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇంటిస్థలాలు కేటాయించాలని, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టుల సంక్షేమనిధి కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీ జిల్లాల్లో కమిటీలు ఏర్పాటుచేయాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా జనవరి నెలాఖరులోగా చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. అన్ని జిల్లా శాఖలు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టి పెద్దసంఖ్యలో జర్నలిస్టులను సమీకరించి విజయవంతం చేయాలని కోరింది.

**5.** ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనవరి నెలలో ప్రత్యేక సంచిక తీసుకురావాలని సమావేశం నిర్ణయించింది. ఈ సావనీర్‌కు జిల్లా శాఖలు ప్రకటనల రూపంలో సహకారం అందించాలని కోరింది. సమావేశానికి హాజరైన జిల్లాలు ఇచ్చిన హామీని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసింది. సేకరించిన ప్రకటనలు వీలయినంత వెంటనే పంపించాలని కోరింది.

**6. 2026** మీడియా డైరీని విజయవంతంగా తీసుకువచ్చేందుకు వీలుగా హామీ ఇచ్చిన ప్రకటనలను వెంటనే పంపాలని కోరింది.

చలో విజయవాడ కార్యక్రమానికి అన్ని జిల్లా శాఖలను సన్నద్ధం చేయాలని, మీడియా డైరీ ప్రకటనలను వెంటనే పంపించాలని, జనవరిలో ప్రత్యేక సంచిక విజయవంతంగా తెచ్చేందుకు అందరూ తోడ్పడాలని కోరుకుంటున్నాం.

అభివందనాలతో

భవదీయుడు

**(జి.ఆంజనేయులు)**

ప్రధానకార్యదర్శి

## జర్నలిస్టు బాలకృష్ణ మృతి

సీనియర్ జర్నలిస్టు ఏలూరు జిల్లా సిపిఐ సమితి నాయకులు పెడసనగట్టి బాలకృష్ణ ఆకస్మికంగా మృతి చెందారు. గుండెపోటు రావడంతో పార్టీ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. జంగారెడ్డిగూడెం డివిజన్ పాత్రికేయునిగా గత రెండు దశాబ్దాలకు పైగా వివిధ పత్రికలు చానల్స్‌లో ఆయన పనిచేశారు. అదే సమయంలో కమ్యూనిస్టు భావజాలం కలిగిన బాలకృష్ణ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ జిల్లా సమితి సభ్యునిగా కొనసాగుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు సోదరులు ఉన్నారు. బాలకృష్ణ జంగారెడ్డిగూడెం పట్టణంలో సుపరిచితుడు కావడంతో ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే నగరంలోని పలువురు ప్రముఖులు, స్నేహితులు, బంధువులు అధిక సంఖ్యలో వచ్చి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. బాలకృష్ణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జబీర్, హరీష్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



సర్క్యులర్ నెం. 58/2021/ప్రధానకార్యదర్శి ది: 11-12-2025

రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,

మిత్రమా!

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో డిసెంబరు 10వ తేదీ 11 గంటలకు జరిగింది. సమావేశానికి అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షత వహించారు. గత సమావేశం నుంచి ఈ సమావేశం మధ్యకాలంలో మరణించిన జర్నలిస్టులకు సంతాపం ప్రకటించి రెండు నిముషాలు మౌనం పాటించింది. అధ్యక్షుని తొలి పలుకుల అనంతరం ప్రధానకార్యదర్శి కార్యకలాపాల నివేదిక, 2025 మే నుంచి నవంబరు వరకు జమాఖర్చుల నివేదికను సమర్పించారు. నివేదికపై సమావేశానికి హాజరైనవారు చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం నివేదికలను ఏకగ్రీవంగా ఆమోదించారు. చర్చల్లో కె.జయరాజ్ (చిత్తూరు), చంద్రమోహనరాజు (కడప), గోరంట్లప్ప, టి.మద్దులేటి (కర్నూలు), సుధాకర్ (నెల్లూరు), గంట్ల శీనుబాబు (విశాఖపట్నం), వెంకటేష్ (అనకాపల్లి), బి.ఈశ్వరరావు (ఎఎస్ఆర్), డి.రవికుమార్ (పార్వతీపురం), వి.నవీన్‌రాజ్ (కాకినాడ), రవికుమార్ (తూర్పుగోదావరి), గుండ రామకృష్ణ (పశ్చిమగోదావరి), వై.శ్రీనివాసరావు (కృష్ణ), ఎం.బి.నాథన్ (ఎన్‌టిఆర్), జబీర్, హరీష్, శంకరరావు, బాబ్జి (ఏలూరు), పి.సాయికుమార్, రత్నాకర్, మహేష్ (గుంటూరు), బి.ఎన్.ప్రసాద్ (పల్నాడు), భక్తవత్సలం (ప్రకాశం), వి.సురేష్, ఒ.శాంతి (విజయవాడ) చర్చల్లో పాల్గొన్నారు. సంఘ నిర్మాణంపై దృష్టి సారించి బలోపేతం చేసేందుకు అన్ని జిల్లా శాఖలు కృషి చేయాలని చర్చల్లో పాల్గొన్నవారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

పార్వతీపురం జిల్లా మహాసభ డిసెంబరు 19,ఫెడరేషన్ తరపున ప్రత్యేక సంచికను తీసుకురావాలని, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా కార్యాచరణ అవసరమని, జర్నలిస్టులపై ఇటీవల కాలంపై పెడుతున్న కేసులను దృష్టిలో పెట్టుకుని డిజిటల్ ప్రైవసీ చట్టానికి సంబంధించి న్యాయకోవిదులతో ఒక సదస్సు నిర్వహించే విషయం ఆలోచించాలని కోరారు.

ఏలూరు జిల్లాలో ఫెడరేషన్ చేపడుతున్న కార్యకలాపాలకు జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు సంపూర్ణ సహకారం అందజేస్తున్నారని తెలియజేశారు. త్వరలో ఏలూరు జిల్లా కేంద్రంలో ఫెడరేషన్‌కు సొంత కార్యాలయం ఏర్పాటు చేయడానికి ప్రయత్నం జరుగుతున్నట్టు వివరించారు. సభ్యత్వ నమోదు, జిల్లాల మహాసభలపై దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని సమావేశం అభిప్రాయపడింది.

రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా పెద్ద ప్రదర్శన విజయవాడలో నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమైంది. రాష్ట్ర మహాసభలు విశాఖపట్నంలో నిర్వహించాలని నిర్ణయించినందున ర్యాలీ విజయవాడలో నిర్వహించి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై స్పందించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని సమావేశం భావించింది. జిల్లాల నుంచి హాజరైన ప్రతినిధులు జిల్లాల వారీగా ఎంతమందిని తరలించేందుకు వీలుంటుందో తెలియజేశారు. దూరప్రాంతంలోని జిల్లాల నుంచి ప్రతినిధుల హాజరు తక్కువగా ఉన్నా సమీప జల్లాల నుంచి పెద్దసంఖ్యలో జర్నలిస్టులను సమీకరించాలని సమావేశంలో మాట్లాడినవారు తెలియజేశారు. జిల్లాల నుంచి తెలియజేసిన సంఖ్యను బట్టి దాదాపు 1500 మందికి పైగా ప్రదర్శనలో పాల్గొంటారు. ఎన్టీఆర్ జిల్లా నుంచి 200, కృష్ణ జిల్లా నుంచి 150, ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 150, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 150, ఏలూరు నుంచి 100, ప్రకాశం నుంచి 100, చిత్తూరు నుంచి 100, విశాఖపట్నం 50, అనకాపల్లి 50, కర్నూలు 50, నంద్యాల 50, కడప 50, పార్వతీపురం 30, ఎఎస్ఆర్ జిల్లా నుంచి 30, నెల్లూరు నుంచి 30 మంది హాజరయ్యే చూస్తామని చెప్పారు.

మీడియా డైరీల ప్రకటనల నిమిత్తం ప్రకాశం లక్ష, విశాఖపట్నం 50వేలు, కర్నూలు 50 వేలు, తూర్పుగోదావరి జిల్లా 50వేలు, కడప 50వేలు, కృష్ణ 50 వేలు, ఎన్టీఆర్ 30వేలు, ఎఎస్ఆర్ 25వేలు, ఏలూరు 25వేలు, చిత్తూరు 20వేలు పంపించగలమని హామీ ఇచ్చారు. ప్రత్యేక సంచిక నిమిత్తం చిత్తూరు రెండు లక్షలు, విశాఖపట్నం 75వేలు, తూర్పుగోదావరి 50వేలు, కడప 50వేలు, ఎన్టీఆర్ 30వేలు, గుంటూరు 30వేలు, ఏలూరు 25వేలు, అనకాపల్లి 25వేలు, నెల్లూరు 30వేలు ప్రకటనలు సేకరిస్తామని హామీ ఇచ్చారు.

# మీడియా ప్రచారంలో రిలయన్స్ టాప్

మీడియా ప్రచారంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ రారాజుగా నిలుస్తోంది. దేశీ మీడియాలో ఎక్కువగా కనిపించే లిస్టెడ్ కంపెనీగా విజికి న్యూస్ మేకర్ ఇండెక్స్‌లో వరుసగా ఆరో ఏడాది అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ తర్వాతి రెండు స్థానాల్లో ఉన్నట్లు విజికీ న్యూస్ మేకర్స్ ర్యాంకింగ్ 2025 ప్రకటించింది. సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్ వార్తల స్కోరు 2021లో 84.9గా ఉంటే 22లో 92.5, 23లో 96.46, 2024 97.43, 2025లో 97.83కు క్రమంగా పెరుగుతూ వచ్చింది. అంటే మీడియా ప్రచారంలో రిలయన్స్ క్రమంగా తన స్థానాన్ని బలోపేతం

## తర్వాతి స్థానాల్లో ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి

చేసుకుంటున్నట్టు ఈ డేటా తెలియజేస్తోంది. ఏఐ మెషిన్ లెర్నింగ్ బిగ్ డేటా ఆపరేషన్ మీడియా అనలటిక్స్ ద్వారా నాలుగు లక్షల పైగా ప్రచురణల్లో బ్రాండ్‌కు ఉన్న ప్రచారం, గుర్తింపు విజికి న్యూస్ మేకర్స్ ర్యాంకింగ్ విశ్లేషిస్తుంటుంది. ప్రభుత్వ రంగ అగ్రగామి సంస్థ ఎస్‌బిఐ 92.81 స్కోర్‌తో రెండో స్థానంలో ఉంటే 88.41 స్కోర్‌తో హెచ్‌డిఎఫ్‌సి మూడో స్థానంలో నిలిచింది. భారతీయ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, టిసిఎస్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, మారుతి సుజుకి, ఐటిసి టాప్ టెన్‌లో ఉన్నాయి. జొమాటో 11 స్విగ్గి 12 వన్97 కమ్యూనికేషన్స్ (పేటియం) 13వ ర్యాంకు దక్కించుకున్నాయి. బ్రాండ్ వారీ వార్తల పరిమాణం, ప్రముఖ వార్తల్లో వాటికి దక్కిన స్థానం ఆయా ప్రచురణలకు ఉన్న విస్తరణ, రీడర్లు ఆధారంగా 0 నుంచి 100 వరకు స్కోర్‌ను విజుకి న్యూస్ మేకర్స్ ర్యాంకింగ్ కేటాయించింది. నాలుగు లక్షలకు పైగా ప్రచురణలో ఒక్కో బ్రాండ్‌కు సంబంధించి ఎన్ని వార్తలు వచ్చాయి ఏ బ్రాండ్‌కు తరచూ ప్రచారం లభిస్తుంది అన్న అంశాలను పరిగణనలోకి తీసుకుంది.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ కమిటీల ఏర్పాటు



స్థానిక అంబా భవాని దేవాలయంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు సోమందేపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెనుగొండ నియోజకవర్గ అధ్యక్షులుగా బాబా ఫక్రుద్దీన్, ఉపాధ్యక్షులుగా నందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, గౌరవాధ్యక్షులు రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులని అన్నారు. సమాజం కోసం పనిచేసే ప్రతి జర్నలిస్టుకు సమస్యలు ఉంటాయని వాటిని కమిటీ ద్వారా పరిష్కరించుకుందామని అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తోటి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పనిచేయాలని సూచించారు. నియోజకవర్గం అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కమిటీ పని చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా పెనుగొండ నియోజకవర్గ కార్యదర్శిగా గోరంట్ల అంబే వెంకటేష్, జగదీష్, రొద్దం కృష్ణప్ప, గోరంట్ల మోహన్‌లను ఎన్నుకున్నారు. పెనుకొండ మండల అధ్యక్షులుగా మహేష్, ఉపాధ్యక్షులుగా వడ్డే శ్రీనివాసులను ఎన్నుకున్నారు. సోమందేపల్లి మండల అధ్యక్షుడిగా సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఆదినారాయణ, బెస్త శ్రీనివాసులు, లీగల్ పాయింట్ మధు, మనోహర్ సాయిప్రసాద్‌ను ఎంపిక చేశారు. రొద్దం మండల అధ్యక్షులుగా ఈడిగా నవీన్ కుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర, చరణ్, నరసింహ కుమార్, నాగరాజు, హరికృష్ణ, శివ, శ్రీనివాసులు, వేణు, మారుతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంపై మోడీ చావు దెబ్బ



ఎస్.వినయ్ కుమార్

ఇప్పటికే కుంచించుకుపోయిన స్వేచ్ఛాయుత జర్నలిజంపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లతో చావుదెబ్బ కొట్టింది. లేబర్‌కోడ్‌లు అమల్లోకి రావడంతో జర్నలిస్టుల, నాన్-జర్నలిస్టుల వేతన బోర్డు వ్యవస్థ రద్దయింది.

వేతన సవరణలో ఇప్పటి దాకా ఏదో ఒక మేరకు పత్రికా సిబ్బందికి జాతీయ స్థాయిలో ఉమ్మడిగా బేరసారాలు ఆడే అవకాశం ఉండేది.వేతన బోర్డుల ముందు జర్నలిస్టులు,నాన్-జర్నలిస్టులు పెరిగిన ధరలను అనుసరించి తమ వేతనాలపై ప్రతిపాదనలు ఉంచేవారు.




చాలా చర్చలు జరిగాక పత్రికల ఆదాయం, సర్క్యులేషన్ వగైరాలను బట్టి ఆయా గ్రూపుల్లోని వివిధ కేటగిరీల వేతనాలపై సిఫారసులు ప్రకటించేది. ఆ సిఫారసులను అమలు చేయడంలో యాజమాన్యాలు జాప్యం చేసినా, టలాయించినా కార్మిక శాఖపై యాజమాన్యాలపై ఒత్తిడి తెచ్చి అమలు చేయించుకొనేవారు.

జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కోర్టులు వేజి బోర్డు సిఫార్సులకు అనుకూలంగా తీర్పులు చెప్పేవి.రాష్ట్ర స్థాయిలో వేజి బోర్డు సిఫారసులను అమలు చేయడానికి ఉన్నత స్థాయి కమిటీలు ఉండేవి. కార్మికశాఖ జాయింట్ కమిషనర్ అధ్యక్షుడిగా యూనియన్ల యాజమాన్యాల ప్రతినిధులు అందులో సభ్యులుగా ఉండేవారు.బోర్డు సిఫారసులను అమలు చేయకుండా యాజమాన్యాలు ఎన్ని ఎత్తులకు, జిత్తులకు పాల్పడినా, చివరికి వాటిని అమలు చేయాల్సి వచ్చేది.

మోడీ ప్రభుత్వం ఆ భద్రతను తొలగించింది. జర్నలిస్టులను, నాన్ జర్నలిస్టులను యాజమాన్యాల దయాదాక్షిణ్యాలకు అప్పగించింది.దానితోపాటు యాజమాన్యాలు జర్నలిస్టులను,ఇతర సిబ్బందిని తమ ఇష్టం వచ్చినట్లు తొలగించడానికి వీలు లేకుండా వర్కింగ్ జర్నలిస్టు చట్టం, కార్మిక చట్టాలు అడ్డుపడేవి. అలా తొలగించబడిన జర్నలిస్టులను నాన్ జర్నలిస్టుల రక్షణకు జర్నలిస్టు సంఘాలు, ప్లాంట్ స్థాయి యూనియన్లు రంగంలోకి దిగేవి. అలా తొలగించిన వారిని యాజమాన్యాలు తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడమో లేదంటే చట్ట ప్రకారం తాము ఇవ్వాల్సిన డబ్బు ఇవ్వడమో చేసేవి.

లేబర్‌కోడ్‌లతో మోడీ ప్రభుత్వం ఇప్పుడు అలాంటి అవకాశాలు లేకుండా చేసింది.తన అప్రజాస్వామిక నిర్ణయాలను, చర్యలను బలపరిచే మీడియా యాజమాన్యలకు మేలు చేసింది.జర్నలిస్టులను నాన్ జర్నలిస్టులను బలిపశువులగా అప్పగించింది.

వేతన బోర్డుల సిఫారసులను వమ్ము చేయడానికి పత్రికల యాజమాన్యాలు అనేక ఎత్తులు వేసేవి. "ఫేక్" కంపెనీలను సృష్టించి తమ సిబ్బందిని ఆ కంపెనీలకు బదిలీ చేసేవి. తమకు వార్తలు ఇవ్వడానికి విలేకరులు లేరని తమకు వేరే ఒక వార్తా సంస్థ వార్తలు ఇస్తోందని బుకాయించే ప్రపంచానికి సుద్దులు చేసే యాజమాన్యాలు తమ సిబ్బంది దగ్గరికి వచ్చేసరికి నిస్సంశయంగా బొంకులాడేవి.

కొన్ని పత్రికలు అడ్వర్టైజ్‌మెంట్, సర్క్యులేషన్ వగైరా అన్ని విభాగాలకు ఫేక్ కంపెనీలను సృష్టించాయి. పైస్థాయి ఉద్యోగలను ఫేక్ కంపెనీలకు చైర్మన్లుగా, మేనేజింగ్ డైరెక్టర్లుగా చూపెట్టేవి.నిర్ణయాలు మాత్రం యాజమాన్యాలే చేస్తాయి. ఆ బినామీలకు కనీసం సమాచారం ఇచ్చేవి కావు. జర్నలిస్టు యూనియన్ల పోరాటం వల్ల తదవరి వేతన సంఘాలు ఈ అక్రమ వద్ధతులపై నియంత్రణలు విధించాయి. చట్టాలను ఉల్లంఘించడానికి పత్రికల యాజమాన్యాలు ఫేక్ కంపెనీలను సృష్టిస్తున్నాయి కనుక ఆయా పత్రికలకు వర్తించే గ్రూపులోని వేతనాలే ఆ ఫేక్ కంపెనీలకు వర్తిస్తాయని స్పష్టం చేశాయి.

కార్మిక కోడ్‌లు అమల్లోకి వచ్చాక యాజమాన్యాలకు ఏ దాపరికం అవసరం లేదు. జర్నలిస్టులను,నాన్ జర్నలిస్టులను నంజుకు తినొచ్చని కోడ్‌ల ద్వారా ప్రభుత్వం



# ఆందరి సహకారంతోనే సమాజాభివృద్ధి

## పాత్రికేయుల వన సమారాధన

నిత్యం పని ఒత్తిడిలో ఉండే పాత్రికేయులకు ఆటవిడుపుగా వనసమారాధన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమని విశాఖ ఈస్ట్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.అప్పలరాజు పేర్కొన్నారు. నగరంలోని మధురవాడ జాతర శిల్ప కళా వేదికలో డిసెంబరు 7న ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఎపిబ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్, స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జర్నలిస్టుల వన సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతోనే సమాజాభివృద్ధి సాధ్యం అన్నారు. పోలీసులు, పాత్రికేయులు నిరంతరం ఒత్తిడి ఎదుర్కొంటు సమాజం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. అలాగే వార్తా సేకరణ చేస్తూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే పాత్రికేయులకు ఆటవిడుపుగా వన సమారాధన కార్యక్రమం నిర్వహించడం హర్షణీయమన్నారు. ప్రకృతి సోయగాల మధ్య జాతరలో జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు విందు, వినోదం పంచే ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తమ ఫెడరేషన్ జర్నలిస్ట్ సంక్షేమమే పరమావధిగా పనిచేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాలు విరివిగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద జర్నలిస్టు అసోసియేషన్ అయిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్‌కు సుదీర్ఘ కాలం పాటు ప్రాతినిధ్యం వహిస్తూ జర్నలిస్టుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించడం తనకు సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫెడరేషన్ నగర అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల వనసమారాధన కార్యక్రమానికి అధిక సంఖ్యలో జర్నలిస్టులు కుటుంబాలతో సహా హాజరు కావడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎఫ్ఎస్ సిఈఓ సునీల్ మహంతి, ఆయుష్ ఆసుపత్రి డాక్టర్ ఆమన్ సాయి, టీడీపీ రాష్ట్ర నాయకులు మొల్లి లక్ష్మణ రావు, పిల్లా వెంకట రావు, ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాస రావు.., డిప్యూటీ సెక్రటరీ ఎ.సాంబశివరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ఆనంద రావు, మధురవాడ నాయకులు బాలు పాత్రో, బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వర రావు, కార్యదర్శి కె మదన్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవికుమార్, ఉపాధ్యక్షులు బి శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన మిమిక్రీ రాజా బాబు ప్రదర్శన ఆహూతులను అలరించింది. కంచరపాలెం మీనాక్షి కూచిపూడి డాన్స్ అసోసియేషన్ డాన్స్ శిక్షకురాలు డి.ఉషారాణి ఆధ్వర్యంలో జరిగిన నృత్య కార్యక్రమాలు కార్యక్రమానికి హైలైట్‌గా నిలిచాయి.

## ప్రసార భారతి చైర్ పర్సన్ రాజీనామా

ప్రసార భారతి బోర్డు చైర్ పర్సన్‌గా ఉన్న మాజీ ఐఏఎస్ అధికారి నవనీత సహగల్ పదవీకాలం ఉన్నప్పటికీ మధ్యలోనే ఆయన తప్పుకున్నారు. ఆయన సమర్పించిన రాజీనామాలను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆమోదించింది. ప్రసార భారతి దేశవ్యాప్తంగా దూరదర్శన్ ప్రసారాలను, ఆకాశవాణి రేడియోసేవల్ని నిర్వహిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాజీ ఐఏఎస్ అధికారి సహగల్‌ను కేంద్రం గత ఏడాది మార్చిలో చైర్ పర్సన్‌గా నియమించింది.

# ఫెడరేషన్ వ్యవస్థాపకులు లక్ష్మణరావు కన్నుమూత!



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ఒకరు, సీనియర్ జర్నలిస్టు టీ.కె.లక్ష్మణరావు హైదరాబాద్‌లో కన్నుమూశారు. తెలుగు పత్రికా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక అధ్యాయాన్ని రాసుకున్న సీనియర్ జర్నలిస్టు, 'మఫసిల్ ఎడిటర్'గా పేరుగాంచిన టీకే లక్ష్మణరావు (70) ఇక లేరు. కొంతకాలంగా అస్వస్థతతో ఉన్న ఆయన డిసెంబర్ 30 హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.

**ప్రత్తిపాడు నుంచి ప్రస్థానం..**

1954లో తూర్పుగోదావరి జిల్లా ప్రత్తిపాడులో లక్ష్మణరావు జన్మించారు. తండ్రి తెంవల్లి ఆంజనేయులు. గ్రేడ్ వన్ తెలుగు పండితులు. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో ఇంటర్మీడియేట్, కాకినాడలో బీఏ చదివారు. పి.హెచ్.డి చేశారు. రాజకీయాలంటే విపరీతమైన ఇష్టం వల్ల రోజూ న్యూస్ పేపర్ చదివే అలవాటు ఉండేది. ఆ క్రమంలో ఉదయం దినపత్రికలో అవకాశం రావడంతో ఊహించని కల నిజమైపోయింది.

1984లో ప్రముఖ ఎడిటర్ ఏబీకే ప్రసాద్ సారథ్యంలో 'ఉదయం' పత్రికలో ట్రైనీ సబ్ ఎడిటర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు 38 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో ఉదయం, ఆంధ్రభూమి, వార్త, సాక్ష వంటి ప్రధాన దినపత్రికల్లో వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆయనకు సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ప్రేరణ. వృత్తి జీవితంలో ఎన్నో ఎదురుదెబ్బలు తిన్నారు. మొత్తానికి నిలదొక్కుకుని ఉన్నత పదవులు పొందుతూ మెయిన్ స్ట్రీమ్ పత్రికల్లో 38 ఏళ్ల ప్రస్థానం సాగించారు. సాక్షి దినపత్రికలో అసిస్టెంట్ ఎడిటర్‌గా పదవీవిరమణ చేశారు. గత పదేళ్లుగా విశ్రాంత జీవితం గడుపుతున్నారు.

గ్రామీణ విలేకరుల పక్షపాతిగా పేరుంది. పత్రికా వ్యవస్థకు గ్రామీణ విలేకరులే పునాదిరాళ్లని బలంగా నమ్మే ఆయన, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ మఫసిల్ ఎడిటర్‌గా ఎంతో గుర్తింపు పొందారు. వార్త అబద్ధపు పొగడ్తలతో ఉండకూడదు. వాస్తవానికి దగ్గరగా ఉండాలి. ఎవరినీ నొప్పించకూడదు అనే సూత్రాన్ని ఆయన త్రికరణ శుద్ధిగా పాటించారు. భాషలో పరుష పదజాలం పెరుగుతున్న నేటి జర్నలిజం పోకడల పట్ల ఆయన ఎప్పుడూ ఆందోళన వ్యక్తం చేసేవారు.

ఆయనకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయన సోదరుల్లో ఒకరైన వేణు ఇటీవలి వరకు సాక్షి అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేశారు.

## ఫెడరేషన్ నివాళి

సీనియర్ జర్నలిస్టు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులలో ఒకరు, సాక్ష దినపత్రికలో అసోసియేట్ ఎడిటర్‌గా పనిచేసిన టీ కే లక్ష్మణరావు మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశాయి. ఫెడరేషన్ ఆవిర్భావంలో చురుకైన పాత్ర పోషించటమే కాకుండా ఫెడరేషన్ బలోపేతం చేసేందుకు కృషిచేసిన లక్ష్మణరావు మృతి ఫెడరేషన్‌కు తీరని లోటు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న సమయంలో అన్ని ప్రాంతాలలో పర్యటించి సంఘాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన కృషి మరిచిపోలేనిది. లక్ష్మణరావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఎన్ఏజె సెక్రటరీ జనరల్ ఎన్ కొండయ్య కోశాధికారి ఎ. అమరయ్య, జెండర్ ఈక్విటీ కౌన్సిల్ చైర్‌పర్సన్ కె.మంజరి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ కన్వీనర్లు వి శ్రీనివాసరావు కే మునిరాజులు నివాళులర్పించారు.



# అక్రిడిటేషన్లకు త్వరగా దరఖాస్తు చేయాలి

జర్నలిస్టుల అక్రిడిటేషన్‌లకు అర్హులైన జర్నలిస్టులు త్వరగా దరఖాస్తు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్.జె.డి) టి. కస్తూరి కోరారు. గుంటూరు సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయ సందర్శనకు డిసెంబరు 6న విచ్చేసిన ఆర్.జె.డి మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అక్రిడిటేషన్ ప్రక్రియను వివరించారు. డిసెంబరు 15 నాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి అక్రిడిటేషన్లు జారీ చేయుటకు సిద్ధంగా ఉండాలని సంచాలకులు ఆదేశించి ఉన్నారని తెలిపారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో వేగవంతం చేయడం జరిగిందని చెప్పారు. అన్ని మీడియా యాజమాన్యాలు తమ సంస్థలో పనిచేస్తున్న జర్నలిస్టుల జాబితా అందజేసి సహకరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులు తమ పేరును వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని, దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. జి.టి.పి.ఎల్ నెట్ వర్క్‌లో వార్తలు ప్రసారం చేస్తున్న లోకల్ ఛానెళ్లకు, ఎం.ఎస్.ఎం.ఇలుగా నమోదు చేసుకున్న ఛానెళ్లకు అక్రిడిటేషన్ల మంజూరుకు అవకాశాలపై కొంత మంది మీడియా ప్రతినిధులు కోరగా, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకుల కార్యాలయంలో సంబంధిత అర్జీలు సమర్పించాలని, దానిపై వచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు.

అక్రిడిటేషన్ల ప్రక్రియలో భాగంగా అందుకున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.


ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, డివిజనల్ పి.ఆర్.ఓ జె. శ్యామ్ కుమార్, వివిధ సంస్థల మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి మృతి



జీలుగుమిల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేలటూరి సత్యనారాయణ (60) అనారోగ్యంతో మృతి చెందారు. గత 25 ఏళ్లుగా వివిధ ప్రముఖ టీవీ ఛానల్ పత్రికల్లో ఆయన పనిచేశారు. జర్నలిస్టుగా ఎన్నో ప్రజా సమస్యలకు వెలికితీసి పరిష్కారానికి కృషి చేసిన ఘనత సత్యనారాయణకు ఉంది. గత మూడేళ్లుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతూ అనారోగ్యం పాలయ్యారు. ఆయన ఆరోగ్యం మరింత విషమించడంతో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. నేలటూరి సత్యనారాయణ మరణవార్త తెలిసిన వెంటనే స్థానికంగా ఉన్న విలేకరులు, రాజకీయ నాయకులు అక్కడకు చేరుకుని తమ నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ శంకర్రావు, ఏలూరు జిల్లా అధ్యక్ష ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు జబీర్, హరీష్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# పెనుమంట్ర విలేకరి సుబ్బరాజు మృతి



పెనుమంట్ర ప్రజాశక్తి విలేకరిగా చాలా కాలంగా పనిచేసి ప్రస్తుతం వజ్ర భారతి పత్రికలో విధులు నిర్వహిస్తున్న నాగరాజు సుబ్బరాజు (48) ఆయన స్వగ్రామం కొణితివాడలో మృతి చెందారు. ఆయనకు తల్లిదండ్రులు, అక్క చెల్లి ఉన్నారు. సుబ్బరాజు అభివాహితులు. ఆయన మృతి పట్ల పశ్చిమగోదావరి జిల్లా ఫెడరేషన్ కన్వీనర్ గుండా రామకృష్ణ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.









విశాఖపట్నంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమం

---



విశాఖపట్నంలో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ కేతన్‌గార్గ్‌ను కలిసిన ప్రతినిధివర్గం

# కోటనందూరు సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ మృతి

కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు లెక్కల శ్రీనివాస్ తుని రామ థియేటర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. కాకినాడ మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కాకినాడ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.నవీన్‌రాజ్, ఎం.లక్ష్మణ్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు.

# సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతి



హిందూపురానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ (54) డిసెంబరు రెండవ తేదీ మృతి చెందారు. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. నగరంలోని దివ్యశ్రీ ఆసుపత్రిలో వారం రోజుల చికిత్స అనంతరం పరిస్థితి విషమించి కన్నుమూశారు. మూడు దశాబ్దాలకు పైగా ఆయన జర్నలిజం వృత్తిలో ఉంటూ వార్త, సూర్య తదితర దినపత్రికల్లో పని చేశారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. కాలవ రమణ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు షఫీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.



# రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టు రాజా మృతి

విశాఖపట్నంలో పబ్లిక్ స్పీచ్ పత్రిక ఎడిటర్‌గా పనిచేస్తున్న సుంకరరాజా రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు నేవీ డే ప్రెస్ మీట్ కవరేజ్ ముగించుకొని ఇంటికి తిరిగి వెళుతుండగా రామ టాకీస్ ప్రాంతంలోని ఆయన నివాసం సమీపంలో ఈ సంఘటన చోటు చేసుకున్నది. మృతి చెందిన రాజా నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. రాజా మృతి పట్ల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖపట్నం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి నారాయణ్, జి శ్రీనివాస్ రావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# సాక్షి జర్నలిస్టు షావలి ఆకస్మిక మృతి



సాక్షి దినపత్రిక రాజమహేంద్రవరం ఎడిషన్‌లో సీనియర్ సబ్ ఎడిటర్‌గా పని చేస్తున్న షావలి ఆకస్మికంగా మృతి చెందారు. మూడు రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను స్థానికంగా ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్చారు. ఆయనకు హఠాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందారు. షావలికి భార్య ఫిరోజ్ భాను. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా శాఖ కన్వీనర్ రవి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

# గుండెపోటుతో జర్నలిస్టు మృతి

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెట్రో ఈవినింగ్ దినపత్రిక విలేకరిగా పనిచేస్తున్న తక్కెళ్ళపల్లి రాజేందర్ గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం కల్వకుర్తిలోని ఆసుపత్రికి తరలించి తరలింపుతుండగా తరలించారు. ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. రాజేందర్ మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎంఏ రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. స్థానిక రాజకీయ నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# షాద్‌నగర్ విలేకరి మృతి

షాద్‌నగర్ పట్టణంలో సాక్షి విలేకరిగా పనిచేస్తున్న జర్నలిస్టు రవి ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తెలంగాణ శాఖ కన్వీనర్ ఎంఏ రవూఫ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

యాజమాన్యాలకు అనుమతి ఇచ్చింది. జర్నలిస్టుల వేతనాలకు, సర్వీసు కండిషన్లకు, పత్రికా స్వేచ్ఛకు సంబంధం ఏమిటీ అని సందేహం ఎవరికైనా కలగొచ్చు. జర్నలిజానికి కొన్ని విలువలు ఉన్నాయి. జర్నలిజం కాలేజీల్లో, శిక్షణా కేంద్రాల్లో వాటిని బోధిస్తారు. ఆ విలువలను అనుసరించి జర్నలిస్టులు తమ వృత్తి ధర్మం నేరవేర్చాలి. ఉద్యోగాల్లో చేరాక, పత్రిక విధానాన్ని బట్టి రాయాల్సి వచ్చినా మౌలిక విలువలకు హాని జరుగుతుంటే అంతరాత్మ అడ్డుపడుతుంది. ఆ అంతరాత్మపైనే మోడీ దెబ్బ వేశారు. జర్నలిస్టులు కూడా ఇతర ఉద్యోగుల వంటి వారేనని మోడీ చెప్పకనే చెప్పారు. ఆ మార్గంలోనే జర్నలిస్టుల రక్షణ కోసం నిలబడే చట్టాలకు నీళ్లొదిలారు.

చాలా ఏళ్లుగానే జర్నలిస్టులు ఉద్యోగ భద్రతను కోల్పోయారు. చట్టాలను లెక్క చేయని యాజమాన్యాల నిరంకుశ ధోరణి వల్ల పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు వీధుల పాలయ్యారు. కార్మికశాఖ చేతులెత్తేయడంతో యూనియన్లు నిర్వీర్యమయ్యాయి. మోడీ ప్రభుత్వంలో ఈ ధోరణి మరింత ఊపందుకొంది. 2014-2019 మధ్య మీడియా కార్పోరేటీకరణ పెద్ద స్థాయిలో సాగుతోంది. సీనియర్ జర్నలిస్టులు కూడా తమ తలలు ఎప్పుడు తెగివడ్తాయోననే భయంతో బతుకుతున్నారు. పెద్ద పెద్ద మీడియా సంస్థలోని పేరు మోసిన జర్నలిస్టుల తలలు ఎలా తెగివడ్డాయో మనం చూశాం. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే తన తల కోట గుమ్మానికి వేలాడవచ్చు లేదా భారీగా పరువు నష్టం దావాలు పడవచ్చునని జర్నలిస్టులు భయపడ్తున్నారు.

ఈ దశాబ్ద కాలంలో పత్రికా రంగంలో కాజువల్, కాంట్రాక్టు పద్ధతిలో జర్నలిస్టుల నియామకాలు పెరిగాయి. అలా ఉద్యోగంలో చేరిన జర్నలిస్టులకు చట్టపరమైన భద్రత ఏ మాత్రం లేకుండా పోయింది. స్వతంత్రంగా వ్యవహరించే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రతనే కాదు, భౌతిక దాడుల నుండి కూడా రక్షణ లభించదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వివిధ వర్గాల్లో వెల్లడయ్యే అసమ్మతులను ప్రజలకు తెలియకుండా కప్పి పెట్టడానికి అవకాశం పెరిగింది.

జర్నలిస్టులు నిర్వహించిన పాత్రపై 1959లో సుప్రీంకోర్టు ఇలా వ్యాఖ్యానించింది. "ప్రజలు తమ భావప్రకటనా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో స్వతంత్రంగా పని చేసే జర్నలిస్టులు పాత్ర ఎంతో ప్రధానమైంది" అని పేర్కొంది. అలాంటి జర్నలిస్టులు స్వేచ్ఛగా పని చేయాలంటే వారికి ఉద్యోగ భద్రత కార్మిక చట్టాల ద్వారా హక్కులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా వారు దానికి బదులు రక్షణ కల్పించే ఆ చట్టాలను బలహీనం చేస్తే జర్నలిస్టులు వేధింపులకు గురవుతారు. దానివల్ల ప్రజాస్వామ్యానికే తీరని హాని జరుగుతుంది.

వర్కింగ్ జర్నలిస్టు, అదర్ న్యూస్ పేపర్ ఎంప్లాయీస్ యాక్టు, అండ్ మిస్లేనియస్ యాక్టు 1955 ద్వారా వర్కింగ్ జర్నలిస్టులకు కొన్ని హక్కుల లభించేవి. ఇప్పుడు తెచ్చిన ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్, అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ ఓఎస్‌హెచ్ 2020 ద్వారా ఆ హక్కులను ప్రభుత్వం రద్దు చేసింది. హక్కుల క్రమబద్ధీకరణ పేర వర్కింగ్ జర్నలిస్టులకు ఇప్పుడున్న హక్కులకే ఎసరు పెట్టింది. లేబర్‌కోడ్ వల్ల జర్నలిస్టులను వర్కర్ 'కేటగిరి' లోకి మార్చి వారి హక్కులను ప్రభుత్వం మంగళం పాడింది. కొత్తగా అమల్లోకొచ్చిన కోడ్ ప్రకారం జర్నలిస్టులకు పాత పని గంటలే కొనసాగుతాయి. జర్నలిస్టులు నెలకు 144 గంటలు అంటే రోజుకు 6 గంటలు పని చేయాలి. బీట్ వారీగా రిపోర్టర్లకు పని అప్పగిస్తారు కనుక పని గంటలను నిర్ణయించడం ఆచరణ సాధ్యం కాదు. డెస్క్ జర్నలిస్టులను పేజీలకు బాధ్యుల్ని చేస్తున్నారు. కనుక వారు కూడా ఎక్కువ గంటలు పని చేయాల్సి వస్తుంది. కాగా కొత్త కోడ్ ప్రకారం జర్నలిస్టులను ప్రభుత్వం ఇతర ఉద్యోగులతో సమానం చేసింది.

రిట్రెంచ్‌మెంట్ సందర్భాల్లో కార్మికులకు ఉన్న హక్కులు జర్నలిస్టులకు వర్తిస్తాయి. ఇది వరకు ఎడిటర్‌ను తొలగించాలంటే ఆరు నెలల నోటీసు ఇవ్వాల్సి వచ్చేంది. ఆ మిగతా జర్నలిస్టులకు మూడు నెలల నోటీసు ఇవ్వాలి. కోడ్‌లు అమల్లోకి వచ్చాయి కనుక ఇప్పుడు సిబ్బంది సంఖ్య 300 మంది లోపు ఉన్న సంస్థల్లో ఇతర వర్కర్ల మాదిరిగా ఒక నెల నోటీసుతో జర్నలిస్టులు తొలగించవచ్చు. 300 మందికి పైగా పని చేసే సంస్థల్లో మూడు నెలల నోటీస్ ఇవ్వాలి. ఎడిటర్‌కు ఎలాంటి ప్రత్యేక రూలు ఏదీ లేదు.

జర్నలిస్టులు కూడా కొత్త చట్టాల ప్రకారం వర్కర్‌కు సమానం కనుక వారు కనీస వేతనానికి వారు అర్హులు. దీనివల్ల బడా కార్పోరేట్ మీడియా సంస్థలు కూడా జర్నలిస్టులకు కనీస వేతనాలు అమలు చేయడానికి చట్ట ప్రకారం అవకాశముంది.

పాత చట్టం ప్రకారం సంస్థలోని సిబ్బంది సంఖ్యతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ గ్రాట్యుటీ వర్తించేది. ఇప్పుడు సిబ్బంది సంఖ్య 10 మందికి దాటితేనే గ్రాట్యుటీ ఉంటుంది. దానికి లోపు సిబ్బంది ఉండే సంస్థలకు గ్రాట్యుటీ వర్తించదు. అంటే మీడియా సంస్థల్లో పని చేసే సిబ్బందిని ఇతర సంస్థల పేర చూపెట్టి జర్నలిస్టులకు గ్రాట్యుటీని ఎగనామం పెట్టే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది.

2014లో సుప్రీం కోర్టు ఎబిబి ప్రయివేట్ లిమిటెడ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పు చెప్తూ 1955 చట్టం రాజ్యాంగాన్ని ఉల్లఘిస్తోందన్న యాజమాన్యం వాదనను కొట్టేసింది. "జర్నలిస్టుల హక్కులను పలచబారిస్తే దాని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుంది. అలా చేస్తే జర్నలిస్టులకు వ్యక్తిగతంగా జరిగే నష్టం కంటే సమాచారం పొందే ప్రజల హక్కుకు తీవ్ర భంగం వాటిల్లుతుంది. అది అనిశ్చితితో కూడిన ప్రమాదకరమైన పెట్టుబడిదారీ విధానానికి దారితీస్తుంది" అని హెచ్చరించింది. తన పదేళ్ల పాలన తర్వాత మోడీ 2014లో సుప్రీంకోర్టు అంచనా వేసిన అదే ప్రమాదాన్నే తెచ్చిపెట్టారు.

**(రచయిత : 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు ఎస్. వినయకుమార్ సెల్ : 9989718311)**

# జర్నలిస్టులందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించండి



విశాఖ జిల్లాలో జర్నలిస్టులు అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని, తక్షణమే అందుకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నేతలు జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను కోరడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్‌ను ఫెడరేషన్ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు పి నారాయణల ఆధ్వర్యంలో పలువురు యూనియన్ నేతలు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన జర్నలిస్టులకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు. అయితే జర్నలిస్టులు అందరి వద్ద తెల్ల రేషన్ కార్డులు లేవని కాబట్టి అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించేందుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరారు. చాలాకాలం నుంచి జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేయలేదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఆయా వినతులపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విశాఖ జిల్లా డిడి సదాశివరావుతో అక్కడికక్కడే చర్చించి జర్నలిస్టుల హెల్త్ ప్రీమియంకు సంబంధించిన వివరాలతో తనకు నివేదిక అందజేయని కోరారు.

అలాగే వైద్య పరీక్షలు నిర్వహణ కోసం ఇప్పటికే వలు ఆసువత్రులతో సంప్రదించడం జరిగిందని, కేజీహెచ్‌లో కూడా వైద్య పరీక్షలు చేయించేందుకు గల అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు..వీలైనంత త్వరలో ఆయా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ స్పష్టం చేసినట్లు గంట్ల శ్రీను బాబు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ని కలిసిన వారిలో విశాఖ జిల్లా ఫెడరేషన్ కార్యదర్శి జి .శ్రీనివాసరావు ఎపి బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు కార్యదర్శి కే మదన్, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ సాంబశివరావు, ఇతర ప్రతినిధులు బి ఆనంద్ చిన్న మధ్య తరహాపత్రికల సంఘం ప్రతినిధి బొబ్బర ప్రసాద్ సీనియర్ జర్నలిస్టు జి కృష్ణమూర్తి తదితరులంతా పాల్గొన్నారు.

# ఈపీఎస్ కనీస పెన్షన్ పెంచే యోచన లేదు

## లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

కనీస పింఛను పెంచాలన్న ఈపీఎఫ్ పెన్షన్ దారుల దీర్ఘకాల డిమాండ్ మరోసారి పార్లమెంట్లో ప్రస్తావనకు వచ్చింది. ఎన్సీపీ సభ్యుడు గోపీనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పరిధిలోని ఉద్యోగుల పెన్షన్ పథకం కింద పెన్షన్ దారులకు ప్రస్తుతం అందజేస్తున్న కనీస పెన్షన్ వెయ్యి రూపాయలను 7500 రూపాయలకు పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందా? ద్రవ్యోల్బణం పెరిగినప్పటికీ ఈపీఎఫ్ పెన్షన్ దారులకు ఎందుకు ఇవ్వడం లేదు అని సభ్యుడు అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబు ఇస్తూ కనీస పెన్షన్‌ను పెంచే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని తెలిపారు. ఈపీఎఫ్ నిధి ఆర్థికపరమైన లోటును ఎదుర్కొంటుందని ఆమె తెలిపారు. కనీస పెన్షన్ పెంచడం వల్ల ఈ ఈపీఎఫ్ నిధిపై మోయలేని భారం పడుతుందని పేర్కొన్నారు. పెన్షన్‌దారులకు కరవుభత్యం ఇవ్వడంపైనా ఎటువంటి హామీ ఇవ్వలేదు.

చిరకాల డిమాండ్లు

ప్రైవేటు, సంఘటిత రంగ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న పెన్షన్ పథకం ఇపిఎప్-95. 1995లో ప్రవేశపెట్టిన ఈ పథకం కింద 80 లక్షల మంది పెన్షన్‌దారులు ప్రయోజనం పొందుతున్నారు. ఈ పథకం కోసం ఉద్యోగుల వేతనంలో 8.33 శాతం సంస్థ యాజమాన్యం అందజేస్తుండగా కేంద్రం 1.16శాతాన్ని (15వేల రూపాయల కనీస వేతన సీలింగ్ వరకు) అందజేస్తుంది. వృద్ధాప్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ పథకం ఉద్దేశించినప్పటికీ 2014లో వెయ్యి రూపాయల కనీస పెన్షన్ ప్రవేశపెట్టినప్పటికీ పెరుగుతున్న ధరలకు ఇది ఏమాత్రం సరితూగడం లేదు. నెలవారీ పెన్షన్‌ను కనీసం ఏడు వేల రూపాయల నుంచి తొమ్మిదివేల రూపాయలకు పెంచాలని పెన&-న్‌దారులు డిమాండ్ చేస్తున్నారు

## అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా త్రివిక్రమరావు

ప్రభుత్వం మండలి వెంకటకృష్ణారావు అధికార భాష సంఘం అధ్యక్షునిగా పి త్రివిక్రమ్ రావును నియమించింది. పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఈయన అధ్యక్షునిగా కొనసాగుతారని ప్రకటించింది. అధికార భాష వ్యవహారాలను చూసే అదనపు సంయుక్త ఉపకార్యదర్శి హోదాలో ఉన్న అధికారి ఈ సంఘానికి కార్యదర్శిగా వ్యవహరిస్తారని వివరించింది. రాష్ట్ర అధికారిక కార్యక్రమాల్లో తెలుగు భాషను ప్రోత్సహించడానికి సంఘం చర్యలు చేపడుతుందని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా త్రివిక్రమరావును నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు అభినందనలు తెలియజేశారు.

## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త

పిఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త ప్రకటించింది. పిఎఫ్ 3.0 పేరుతో కొత్త నిబంధనలను అమలులోకి తీసుకురానున్నట్లు వెల్లడించింది. ఉద్యోగుల భవిష్య నిధి వ్యవస్థను మరింత డిజిటల్‌గా సులభతరంగా మార్చడమే లక్ష్యమని కేంద్రం తెలిపింది. కొత్త నిబంధనలతో పిఎఫ్ ఉపసంహరణ ప్రక్రియ మరింత త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. ఆన్‌లైన్ సేవలు మరింత మెరుగవడంతో ట్రాన్‌ఫర్లు, క్లెయిములు, బ్యాలెన్స్ వివరాలు తక్షణమే తెలుసుకునే విధంగా వ్యవస్థను సంసిద్ధం చేయనున్నారు. దీంతో పిఎఫ్ ఖాతాదారులకు మరింత సౌలభ్యం, స్పష్టత లభించనుందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పిఎఫ్ ఖాతాల్లోని డబ్బును సులభంగా ఉపసంహరించుకునేందుకు వీలు కలిగేలా కేంద్రం కీలక మార్పులు చేస్తోంది. గతంలో ఉన్న ఉపసంహరణ పరిమితులను సవరించి అవసరమైనప్పుడు వెంటనే నగదు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటుంది. ఏటీఎం కార్డులు, యూపీఐ ద్వారా తీసుకునే వెసులుబాటు కల్పించనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త విధానం వచ్చే సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇంతకుముందు ఉద్యోగులు విధుల నుంచి మానేసిన ఒక నెల తర్వాత మాత్రమే పిఎఫ్ బ్యాలెన్స్ లోని 75 శాతం సొమ్ము ఉపసంహరించుకునే అవకాశం ఉండేది. మిగిలిన 25 శాతం మొత్తం తీసుకోవాలంటే రెండు నెలల వరకు వేచి ఉండాల్సి వచ్చేది. తాజా మార్పులతో ఉద్యోగం మానేసిన వెంటనే భవిష్యనిధి నిల్వలోని 75 శాతం మొత్తం తీసుకునే వెసులబాటు కల్పించనున్నారు. మిగిలిన మొత్తాన్ని 12 నెలల తర్వాత పూర్తిగా ఉపసంహరించుకునే అవకాశం ఇవ్వనున్నట్లు కేంద్రం తెలిపింది. గతంలో విద్యా వివాహం లేదా ఇతర అవసరాల కోసం పిఎఫ్ సొమ్ము తీసుకోవాలంటే సంబంధిత ఆధార పత్రాలు సమర్పించాల్సి ఉండేది. ఇప్పుడు ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేకుండా ఉపసంహరించుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

## పత్రికల పఠనం తప్పనిసరి!

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వార్తాపత్రికల పఠనాన్ని పాఠశాలల్లో అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిరోజు ఉదయం విద్యార్థుల్ని సమావేశపరిచే సమయంలో కనీసం పది నిమిషాల సమయాన్ని వార్తాపత్రికల పఠించడానికి కేటాయించాలని స్పష్టం చేసింది. ఈ సమయంలో వంతుల భారీగా విద్యార్థులు వార్తాపత్రికల్లోని ప్రధాన వార్తలను, సంపాదకీయాలోని ముఖ్యాంశాలను, జాతీయ, అంతర్జాతీయ, క్రీడావార్తలను చదివి వినిపిస్తారు. నేటి పదం రూపంలో వార్తాపత్రికల నుంచి ఐదు క్లిష్టమైన పదాలను గుర్తించి నోటీసు బోర్డు పై రాయాల్సి ఉంటుంది. దీని వల్ల విద్యార్థుల పదజాలం మెరుగవుతుంది. వార్తాపత్రికలను చదవడం వల్ల విజ్ఞానం పెరిగి కొత్త కొత్త పదాలు తెలియడంతో పాటు సామాజిక అవగాహన, ఆలోచన తీరు మెరుగుపడి పోటీ పరీక్షలకు బాగా సిద్ధపడ్డానికి వీలుంటుందని, తప్పుడు వార్తలపై చైతన్యం పెరుగుతుందని యూపీ ప్రభుత్వం భావిస్తోంది. పత్రికలు చదవటమే కాకుండా సొంతంగా పత్రికలు, పుస్తకాలు తయారు చేయడం, సంపాదకీయాల తరహాలో రచించడం వంటివి ప్రోత్సహించాలని ప్రభుత్వం సూచించింది. తొమ్మిది నుంచి 12వ తరగతి విద్యార్థులలో బృంద చర్చలను నిర్వహించాలని, వార్తల క్లిప్పింగులతో ఆల్బమ్ తయారీని ప్రోత్సహించాలని కూడా పేర్కొంది.

**పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికల బదులు పుస్తకాలు**

ఫోన్లో సామాజిక మాధ్యమాలకు సాధ్యమైనంత దూరంగా ఉంటూ పుస్తకాలు చదివేలా ప్రోత్సహించడానికి నవంబర్ 2న కూడా ప్రభుత్వం ఒక ఉత్తర్వు ఇచ్చింది. విద్యార్థులు ప్రభుత్వ గ్రంథాలయాలకు వెళ్లి ప్రతి వారం తమ పాఠ్యాంశాలతో సంబంధం లేని కనీసం ఒక పుస్తకాన్ని అయినా చదవడాన్ని తప్పనిసరి చేసింది. బాగా చదివిన వారికి ప్రశంసా పత్రాలు ఇస్తోంది. పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల్లో పుష్ప గుచ్ఛాలు, ట్రోఫీలకు బదులుగా పుస్తకాలని ఇవ్వాలని ప్రచారాన్ని పెద్ద ఎత్తున చేపట్టింది. ఈ రెండు ఉత్తర్వుల్ని రాష్ట్రమంతటా కచ్చితంగా అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. పిల్లల్లో భాషాభివృద్ధికి, వారిలో విషయ పరిజ్ఞానం పెంపొందించుకునేందుకు ఈ పద్ధతి చాలా ఉపయుక్తంగా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పాత పత్రికల వ్యాపారవేత్త



పాత వార్తాపత్రికలు ఇంట్లో ఉంటే ఏం చేస్తాం? అమ్మేయడం, పడేయడమో చేస్తాం. కానీ సుశీలా దేవి అలా చేయలేదు. వాటికో రూపం ఇచ్చారు. అవి ఆమెతోపాటు మరికొందరు మహిళల తలరాతని మార్చింది. అది ఎలాగంటే....

సుశీలాదేవిది రాజస్థాన్ లోని అస్వార్. భర్త 17యేళ్ల క్రితం చనిపోయారు. దీంతో ఐదుగురు పిల్లల బాధ్యత ఆమె మీద పడింది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం. ఏదో ఒక పని చేయకపోతే పిల్లలను చదివించడం కష్టం. అందుకే ఆమె చేనేత, టైలరింగ్, బ్లాక్ ప్రింటింగ్‌లలో శిక్షణ తీసుకున్నారు. వాటి ద్వారా ఉపాధి పొందేవారు. ఒకసారి ఆమెకు ఇంట్లో పాత వార్తాపత్రికలు కనిపించాయి. పడేయకుండా వీటి నుంచి ఏదైనా చేయొచ్చా అన్న ఆలోచన మెదిలిందామెలో. దీంతో వాటిని కత్తిరించి దారాల సాయంతో మగ్గంపై నేసి వస్తువులను తయారు చేయడం మొదలుపెట్టారు. లాప్‌టాప్, టోట్‌బ్యాగులు, ఎన్వలప్‌లు, ఆభరణాల బ్యాగులు, గిఫ్ట్ ప్యాక్‌లు ఇలా ఎన్నో తయారు చేశారామె. వాటికి సహజ రంగులే అద్దుతారు. ఆకర్షణీయంగా, ఆధునిక అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దుతుండడంతో తన ఉత్పత్తులకు చుట్టుపక్కల ప్రాంతాలలోనే కాదు, విదేశాల్లోనూ డిమాండ్ ఏర్పడింది. ఈమె ఉత్పత్తులు అమెరికాకు ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. కాగితంతో చేసినవే అయినా ఎక్కువకాలం మన్నేలా జాగ్రత్తలు తీసుకుంటారు. కాబట్టే ఆదరణ పెరుగుతుంది అనే సుశీల ఇతర మహిళలకూ తయారీలో శిక్షణ ఇస్తున్నారు. ఇలా 50 మంది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు. 'ఇప్పుడు లక్షల్లో వ్యాపారం చేస్తున్నాం. విదేశాలకీ మా వస్తువులు పంపుతున్నాం. కానీ తొలిరోజుల్లో చాలా ఇబ్బందులు పడ్డాం. మహిళలమంతా జలప్రతాప్ స్వయం సహాయక సంఘంగా ఏర్పడ్డాం. మా సంపాదనలో కొంతమొత్తం దాచి వ్యాపారం ప్రారంభించాం. తరువాత బ్యాంకు నుంచి లోను తీసుకున్నా' మనే సుశీల ఒంటరి మహిళ వ్యాపారం పేరుతో ఊళ్లు తిరుగుతోందంటూ హేళనలను ఎదుర్కొన్నారు. అయినా ఆమె వెనుకడుగేయలేదు. కాబట్టే ఒకప్పుడు ఆమె అవమానించిన వారి చేతే శభాష్ అనిపించుకుంటున్నారు. ఈమె ప్రయాణం స్ఫూర్తిదాయకమే కదా! **(ఈనాడు దినపత్రిక సౌజన్యంతో)**

# జర్నలిస్టుల సంక్షేమానికి చేయూత

జర్నలిస్టుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతిస్తామని విశాఖపట్నం మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ చెప్పారు. నూతన సంవత్సరం సందర్భంగా జర్నలిస్టుల యూనియన్లు, పత్రికలకు ప్రకటనలు ఇచ్చే విషయమై మున్సిపల్ కమిషనర్‌తో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ పి.జె. ఆర్ ఎస్‌లో చర్చించింది. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పి.నారాయణ్, కార్యదర్శి జి. శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఎన్. రామకృష్ణ, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌లు మున్సిపల్ కమిషనర్ కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. డైరీలు, క్యాలెండర్లకు ప్రకటనలు ఇచ్చేందుకు కమిషనర్ సుముఖత వ్యక్తం చేసిన ఆయనకు జర్నలిస్టుల సంఘాలు ధన్యవాదాలు తెలియజేశారు. జర్నలిస్టులకు సహకరించేందుకు ప్రభుత్వం అన్ని సమయాల్లో సంసిద్ధంగా ఉంటుందిన ఆయన చెప్పారు. విశాఖపట్నంలో మీడియాకు అన్ని రకాల సహకారాన్ని అందజేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. మునిసిపల్ కార్పొరేషన్ ప్రతియేటా మీడియాకు సంపూర్ణ సహకారం అందజేస్తున్నదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రతి సందర్భంలో మీడియాకు కార్పొరేషన్ తోడ్పాటు అందజేస్తున్నదని ప్రతిగా అటువంటి సహకారాన్ని మీడియా నుంచి కోరుకుంటున్నామని ఆయన మీడియా ప్రతినిధులను కోరారు. దానికి స్పందించిన మీడియా ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.



# ప్రమాదానికి గురైన జర్నలిస్టుకు పరామర్శ

విశాఖపట్నం జిల్లా ఆరిలోవకు చెందిన సీనియర్ పాత్రికేయుడు రాము దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు.. మారికివలస సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో భార్య భర్తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.. రాము కుడిచేతి ఎముక దెబ్బతినగా అతను భార్యకు కూడా చేతులతో పాటు పలు ప్రాంతాల్లో గాయాలయ్యాయి.. ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నారు.. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు రాము దంపతులను ఆరిలోవలోని వారి నివాసంలో పరామర్శించారు.. ప్రమాదం జరిగిన విషయాన్ని వైద్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తాను అండగా ఉంటానని రాము దంపతులకు భరోసా కల్పించారు.. అలాగే తన పరిధి మేరకు ఆర్థిక సహాయం అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సాయం అందిస్తూ ఉంటానని చెప్పారు.



# అబ్బాస్‌కు పరామర్శ

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యూజేఎఫ్ )అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ అబ్బాస్ ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలు రావడంతో ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం ఆయన కోలుకుని విశ్రాంతి తీసు కుంటున్నారు. ఫెడరేషన్ నాయకులు ఆయనను నూజివీడులోని స్వగృహంలో కలసి పరామర్శించారు, ఏలూరుజిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్ డి జబీర్ జిల్లా కార్యదర్శి హరీష్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ శంకర్ రావు, జిల్లానాయకులు బీసీఎన్ ఛానల్ అధినేత షకీల్ బాబ్జి తదితర నాయకులు పరామర్శించారు. ఆయన వేగంగా కోలుకోవాలని తిరిగి దైనందిని జీవితంలో యథా విధిగా పాల్గొనాలని ఈ సందర్భంగాఫెడరేషన్ నాయకులు కోరారు. నూజివీడు మీడియా ప్రతినిధులు నూజివీడు డివిజన్ సెక్రటరీ నీలావన వెంకటేశ్వర్లు(వెంకట్), సేవ ట్రస్ట్ వ్యవస్థావకులు తిరువీధి లక్ష్మీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో జర్నలిస్టుకు జైలు

బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ సర్కారును కూల్చేందుకు కుట్రపన్నారనే అరోపణలపై సీనియర్ జర్నలిస్టు నేషనల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు షౌకత్ మహమ్మద్‌ను స్థానిక కోర్టు కటకటాల్లోకి పంపింది. పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. విదేశీ నిఘా సంస్థలతో కుమ్మక్కై ఈ మేరకు కుట్ర పన్నారంటూ ఉగ్రవాద వ్యతిరేక చట్టంలోని పలు అభియోగాలు మోపారు. విచారణ నిమిత్తం ఆయనను రిమాండుకు అప్పగించాలని కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు.

# రాష్ట్రంలో మరింత మందికి ఈఎస్ఐ రక్షణ

ఆంధ్రప్రదేశ్‌లో కార్మికుల సామాజిక భద్రతకు కీలకమైన మలుపు కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన సామాజిక భద్రత కోడ్ 2020లోని కొత్త వేతన నిర్వచనం కారణంగా ఇప్పటివరకు ఈఎస్ఐ ఉద్యోగుల రాజ్య బీమా వైద్య సేవలకు దూరంగా ఉన్న లక్షలాదిమంది కార్మికులు ఇకపై బీమా రక్షణ పొందే అవకాశాలు ఏర్పడ్డాయి. వేతనంలో అలవెన్సుల వాటాను 50 శాతానికి పరిమితం చేస్తూ తీసుకొచ్చిన నిబంధనతో నెలకు 42 వేల వరకు సంపాదించే ఉద్యోగులు కూడా ఈఎస్ఐ పరిధిలోకి వచ్చే పరిస్థితి నెలకొంది.

**42 వేల వరకు సంపాదించినా ఈఎస్ఐ**

ఈ కొత్త లెక్క ప్రకారం మూలవేతనం ప్లస్ డి ఎ కలిపి 21 వేల లోపు ఉంటే ఉద్యోగి ఈఎస్ఐకి అర్హుడు. అలవెన్స్ ఎక్కువగా ఉన్న అది 50శాతం మించిన భాగం వేతనంలో కలుస్తుంది. ఈ లెక్కన నెలకు మొత్తం వేతనం 42 వేల వరకు ఉన్న ఈఎస్ఐ పరిధిలోకి వచ్చే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు మొత్తం వేతనం 30 వేల రూపాయలు. మూలవేతనం ప్లస్ డి ఏ 12 వేల రూపాయలు, ఇతర అలవెన్సులు 18 వేల రూపాయలు. మొత్తం వేతనంలో అలవెన్సులు 50శాతం అంటే 15000 వరకు మాత్రమే అనుమతి ఇక్కడ అలవెన్సులు 18000 ఉండడంతో అదనపు 3000 వేతనంలో కలుస్తుంది. కొత్తగా లెక్కించే వేతనం 12000 ప్లస్ 3000 మొత్తం 15000. ఇది 21 వేల లోపు కాబట్టి ఉద్యోగి ఈఎస్ఐ వైద్య సేవలు వర్తిస్తాయి.

**కార్మికులకు కీలకం**

ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, ప్రైవేట్ పరిశ్రమల కార్మికులు ఉన్నారు. వీరిలో చాలామందికి మూలవేతనం తక్కువగా చూపించి అలవెన్స్ ఎక్కువగా ఇస్తూ ఈపీఎఫ్, ఈఎస్ఐ చందాలను తప్పించుకునే పరిస్థితి ఉండేది. కొత్త నిబంధనలతో ఉద్యోగులు, ఉద్యోగుల ఈపీఎఫ్ చందాలు పెరుగుతాయి. యాజమాన్యం చెల్లించే వాటా కూడా ఎక్కువ అవుతుంది. దీర్ఘకాలంలో ఉద్యోగులకు అధిక పెన్షన్ భద్రత లభిస్తుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో పాటు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి

వస్తాయి.

**ఈఎస్ఐసి స్పష్టమైన అదేశాలు**

కొత్త వేతన నిర్వచనాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఎంప్లాయిస్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ కేంద్ర కార్యాలయం ప్రాంతీయ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈఎస్ఐకి బయట ఉన్న అర్హులైన కార్మికులను గుర్తించాలి. యాజమాన్యాలకు పూర్తి అవగాహన కల్పించాలి. ఈపీఎఫ్ పరిధిలో ఉండి ఈఎస్ఐకి దూరంగా ఉన్న ఉద్యోగులను తనిఖీ ద్వారా చేర్చాలి. ఏపీలోని ప్రాంతీయ కార్యాలయాలు ఈ మేరకు చర్యలు ప్రారంభించినట్లు సమాచారం.

రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగులకు వైద్య భద్రత పెద్ద సమస్య. ఈ మార్పుతో కనీసం ఆరోగ్య విషయంలో భయం తగ్గుతుంది అని కార్మిక నాయకులు అభిప్రాయపడుతున్నారు.

యాజమాన్యాలకు కూడా మార్పు తప్పదు. ఇకపై సంస్థలు వేతన నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించక తప్పదు. మూలవేతనాన్ని కృత్రిమంగా తగ్గించి అలవెన్సులు పెంచే విధానానికి బ్రేక్ పడనుంది. ఇది పారదర్శకత పెంచడమే కాకుండా ఉద్యోగ యాజమాన్య సంబంధాల్లో నమ్మకాన్ని పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటీ, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కాంట్రాక్ట్ లేబర్ రంగాలలో పనిచేస్తున్న లక్షల మంది ఉద్యోగులకు ఈ మార్పు గణనీయమైన లాభం చేకూర్చనుంది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, శ్రీకాకుళం, అనంతపురం వంటి పారిశ్రామిక సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగులకు ఈ నిబంధన వరంగా మారనుంది. ఇంతవరకు మొత్తం వేతనం మూలవేతనం ప్లస్ డి ఎలు 21 వేల లోపు ఉన్నప్పుడే ఈఎస్ఐ వర్తించేది. దీంతో కొద్దిపాటి మూలవేతనం చూపించి మిగతా మొత్తాన్ని అలవెన్సుల రూపంలో చెల్లించే సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఈఎస్ఐకి

అర్హులు కాకుండా పోయేవారు. ఇప్పుడు ఆ పరిస్థితికి బ్రేక్ పడనుంది.

**కొత్త వేతన నిర్వచనం**

ఇదే సామాజిక భద్రత కోడ్‌లోని సెక్షన్ 28 ప్రకారం వేతనంలో లెక్కించేవి మూలవేతనం, కరువు భత్యం, డిఏ, రిటైనింగ్ అలవెన్స్. వేతనంలో లెక్కించనివి బోనస్, ఇంటి అద్దె భత్యం (హెచ్ఆర్ఏ), ట్రావెలింగ్ అలవెన్స్, ఓవర్ టైం వేతనం, కమిషన్లు, ప్రత్యేక ప్రోత్సాహకాలు, గ్రాడ్యుటీ, పదవి విరమణ ప్రోత్సాహం. అయితే గ్రాట్యూటీ, పదవీ విరమణ ప్రోత్సాహకం మినహా మిగిలిన అలవెన్సుల మొత్తం వేతనంలో 50 శాతానికి మించకూడదు. ఒకవేళ మించితే ఆ అదనపు మొత్తాన్ని వేతనంలో కలిపి లెక్కిస్తారు.



# జర్నలిస్టుల చలో విజయవాడ

## ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ పిలుపు

లేబర్ కోడ్ల అమలును ఉపసంహరించుకొని వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. విజయవాడలో డిసెంబర్ 10వ తేదీ జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన సమావేశం ఫెడరేషన్ మహాసభను విశాఖపట్నంలో ఫిబ్రవరి నెలలోగా నిర్వహించాలని నిర్ణయించింది ఈ మహాసభకు ముఖ్యమంత్రిని ముఖ్య అతిధిగా ఆహ్వానించాలని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను అతిధులుగా పిలవాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర ఫెడరేషన్ మహాసభ విశాఖపట్నంలో జరిగే నాటికి పెండింగ్‌లో ఉన్న మిగిలిన జిల్లాల మహాసభలను పరిపూర్తి చేయాలని జిల్లా శాఖలకు ఆదేశించింది. ఈ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షత వహించారు.

జర్నలిస్టుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించే విధంగా ఉన్న డిజిటల్ ప్రైవసీ చట్టానికి సంబంధించిన అంశంపై చర్చించేందుకు న్యాయ కోవిదులు జర్నలిస్టులతో కూడిన రౌండ్ టేబుల్ సమావేశం లేదా సదస్సును విజయవాడలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ అంశంపై ఇప్పటికే ఎడిటర్స్ గిల్డ్ 35 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని ఐటీ శాఖ ముందు ఉంచినప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల సమావేశం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది.

జర్నలిజం వృత్తికి ఏర్పడుతున్న ఆటంకాలను దృష్టిలో పెట్టుకుని వృత్తిని కాపాడుకునేందుకు జర్నలిస్టును రక్షించుకునేందుకు వీలైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని జాతీయ సంఘం ఇప్పటికే పిలుపునిచ్చింది. ఆ నేపథ్యంలో నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) ఇచ్చిన పిలుపుమేరకు జర్నలిజాన్ని కాపాడేందుకు జర్నలిస్టును రక్షించేందుకు వీలైన రీతిలో కార్యక్రమాలు చేపట్టేందుకు జిల్లా శాఖలు సంసిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖలకు పిలుపు ఇచ్చింది. సంఘ నిర్మాణాన్ని మరింత పటిష్ఠ పరిచేందుకు వీలుగా అన్ని జిల్లాల కార్యవర్గాలను తక్షణం సమావేశపరిచి చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంసిద్ధం చేయాలని కోరింది. విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో అన్ని జిల్లాల నుంచి ఆఫీస్ బేరర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. సౌహార్ధ ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు తోడ్పాటు అందిస్తామని అన్ని జిల్లాల నుంచి తమ ప్రాతినిధ్యం ఉండేలా చూస్తామని ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ నుంచి హాజరైన ప్రతినిధులు హామీ ఇచ్చారు.



# హైపవర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తాం

### రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత

జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా రాష్ట్రస్థాయిలో హైపవర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తామని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు. సచివాలయంలో డిసెంబర్ 9వ తేదీ హెూం మంత్రిని కలిసిన ఫెడరేషన్ ప్రతినిధి వర్గం జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను నియమించాలని అందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్రం విడిపోయాక అప్పట్లో ఏర్పాటైన ప్రభుత్వం జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీలను నియమించిందని, రాష్ట్రస్థాయి హైపవర్ కమిటీని ఏర్పాటుచేసిందని మంత్రికి వివరించారు. అనంతర కాలంలో ప్రభుత్వం కమిటీలను నియమించలేదని తెలియజేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే కమిటీ నియామకంపై తగిన చర్యలు తీసుకోవాలని ఓ ఎస్ డి అనిల్ కుమార్‌కి ఆదేశం ఇచ్చారు. మంత్రిని కలిసిన ఫెడరేషన్ ప్రతినిధి వర్గంలో ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులుతో పాటుగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమి శ్రీ,, ఎంబీనాథన్, ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆనంద్, చిన్న పత్రికల సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్‌లు ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుంది. ఈ కమిటీ కూడా చాలాకాలంగా నియామకానికి నోచుకోలేదు. రాష్ట్రం విడిపోయిన నాటి నుంచి ఈ కమిటీ నియామకం జరగలేదు. ఈ కమిటీ జర్నలిస్టులు, వారికి, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య అవసరాలకు ఉద్దేశించినది. తరువాతి కాలంలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వారికి మూడేళ్లపాటు నెలకు వెయ్యి రూపాయలు పెన్షన్‌గా ఇచ్చేవారు. వృద్ధాప్యంలో ఉన్న జర్నలిస్టులకు కూడా ఇది తాత్కాలిక ఉపశమనంగా పనిచేసేది. రాష్ట్రం విడిపోయిన అనంతరం ఈ కమిటీ నియామకాన్ని పట్టించుకోలేదు. ఆరోగ్యబీమాకు ప్రత్యేకమైన ఏర్పాటు ఉన్నందున ఈ కమిటీ నియామకం గురించి ఎవరికీ పట్టలేదు. కానీ జర్నలిస్టుల సామాజిక భద్రతకు ఈ పథకాన్ని వినియోగించుకుంటే వృద్ధాప్యంలోని జర్నలిస్టులకు ఎంతగానో తోడ్పడుతుంది. నెలకు వెయ్యి రూపాయల చొప్పున మూడేళ్లపాటు జర్నలిస్టు కుటుంబానికి తోడ్పడేందుకు ఉపయోగపడే ఈ పథకం మరింత నిర్మాణాత్మకంగా ఆమలుచేస్తే జర్నలిస్టుల పెన్షన్ పథకాన్ని నిరాటంకంగా నిర్వహించేందుకు పనిముట్టుగా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం రాష్ట్రంలోని వృద్ధుల కోసం వృద్ధాప్య పెన్షన్ అమలు చేస్తోంది. చాలా పరిమిత సంఖ్యలో ఉండే జర్నలిస్టులకు వృద్ధాప్య పెన్షన్ ఇచ్చేందుకు అవసరమైన కార్యాచరణకు సిద్ధపడితే అది వృద్ధాప్యంలో ఉండే జర్నలిస్టులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుంది. ప్రభుత్వం చిత్తశుద్ధిలో ఒక పథకం అమలు చేసిందనే పేరు వస్తుంది.